www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

బుధవారం జూన్ 18, 2025 | సంపుటి : 21 సంచిక : 272 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Hyderabad Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## చమురు ధరలపై తీవ్ర ప్రభావం..



పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం

మరింతగా పెరగనున్న రూపాయి మారకం

4వ పేజీలో..

TV3 CHANNEL

ట్రంప్ తీరుతో... అమెరికాలో అనిశ్చితి! 4లో

## కుప్పంలో ఓ మహిళ పట్ల అమానుష ఘటనపై...

# సీఎం ఆగ్రహం



కన్న కొడుకు ముందే తల్లికి జరిగిన ఘోర అవమానం

బాకీ వసూలు కోసం చెట్టుకు కట్టేసి హింస

హింసించిన వారిపై వెంటనే చర్యలకు ఎస్పీకి ఆదేశం

భవిష్యత్‌లో పునరావృతం కాకుండా పోలీసులు చూడాలి

బాధిత కుటుంబానికి అధికారులు అండగా ఉండాలి

మహిళను కట్టేసి దాడి చేయడం అమానుషం : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

అమరావతి, జూన్ 17 (నినాదం) : అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. స్వయంగా సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోనే ఈ ఘటన జరిగింది. దీనిపై వచ్చిన కథనాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. 5

## సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటు

సమీక్షించిన సీఎం చంద్రబాబు

సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం యోచన చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సర్క్యులర్ ఎకానమీ పై రాష్ట్ర సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. 5

## ఆపరేషన్ సిందూర్‌తో

# టెర్రరిస్టుల అణచివేత

పాక్ దుర్నీతిని ప్రపంచదేశాలకు వివరించాం

భారత్ చర్యలను సమర్థించిన పలు దేశాలు

దౌత్యపరమైన విజయం సాధించామన్న ఎంపీ మాధుర్

అంబేద్కర్ కోనసీమ, జూన్ 17 (నినాదం): ఆపరేషన్ సిందూర్‌ని ప్రారంభించి టెర్రరిజం అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి తెలిపారు. 5




## అమరావతి నిర్మాణంలో

# కీలక అడుగు 2

పెండింగులో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

రూ.2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్





## నేడు పల్నాడు జిల్లాలో

# వైఎస్ జగన్ పర్యటన

పరిమిత సంఖ్యలో రావాలని పోలీసుల ఆంక్షలు

గుంటూరు, జూన్ 17 (నినాదం) : నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు.. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పర్యటించేందకు వెళ్లనున్నారు. ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల చేరుకుంటారు. అక్కడ ఆత్మహత్య చేసుకున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.. అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు..

5వ పేజీలో..

## గోదావరి మిగులు జలాలతో

# బనకచర్ల..



సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్ 5

ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు

## బెట్టింగ్ అప్పులతో చనిపోయిన..

# పరామర్శలా..

కూటమి ప్రభుత్వానికి సంబంధం ఏమిటి?

జగన్ తీరుపై ధూళిపాళ్ల మండిపాటు 2

## ఆపరేషన్ కగార్

# వెంటనే ఆపాలి

ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు

ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి

ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు

కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

హైదరాబాద్, జూన్ 17 (నినాదం): ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. 2



## ఒకేరోజు 600 మంది..



# ఫోన్ల ట్యాప్

ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్

జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్, రఘునందన్ రావు

మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు 2

## బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి



వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఈ వ్యవహారంలో కేసీఆర్ సిగ్గుతో తలదించుకోవాలి

జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్ 2

## రాష్ట్రాభివృద్ధిని చూసి

# ఓర్వలేకపోతున్నారు..

బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసి పోయారు

ఉచిత కరెంట్ అంటూ చేసిన అప్పులు కూడా నెత్తిన వేశారు

అయినా.. డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నాం..

భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు డిప్యూటీ సీఎం భట్టి శ్రీకారం

సౌర విద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం : మంత్రి శ్రీధర్‌బాబు



రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్‌కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 17 (నినాదం) : రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్‌కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు

మిగతా 2లో..

## 'కన్నప్ప' ప్రీ రిలీజ్‌లో

# అవరోధాలు

బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు

హైకోర్టులో రిట్ పిటిషన్‌పై విచారణ


కేసును 27కు వాయిదా వేసిన హైకోర్టు




2

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా భేటీ



జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు.

2

## సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటు
### సమీక్షించిన సీఎం చంద్రబాబు



**అమరావతి, జూన్ 17 (నినాదం) :** సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం యోచన చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సర్క్యులర్ ఎకానమీపై రాష్ట్ర సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సర్క్యులర్ ఎకానమీ పార్కులపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. వ్యర్థాల నుంచి సంపదసృష్టి, వనరుల పునర్వినియోగంపై సమీక్షలో చర్చించారు. అయితే 'మెటీరియల్ రీసైక్లింగ్‌కి అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 11 రంగాలపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల నుంచి సర్క్యులర్ ఎకానమీ సృష్టించేలా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. వీటికి అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది.

## అమరావతి నిర్మాణంలో కీలక అడుగు

**అమరావతి, జూన్ 17 (నినాదం) :** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక అడుగు పడింది. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో రూ.1,329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం, రూ. 1,458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులను సీపీడబ్ల్యూడీ నిర్మిస్తుందని కేంద్ర ఆర్థికశాఖ కార్యాలయం మెమోరాండం విడుదల చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎక్స్ వేదికగా వివరాలను వెల్లడించారు.

## చంద్రబాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం
### రాష్ట్రంలో మహిళలకు కల్పిస్తున్న రక్షణ ఇదేనా ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

**అమరావతి, జూన్ 17 (నినాదం) :** చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకో అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు. చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయం లో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## 'కన్నప్ప' ప్రీ రిలీజ్‌లో అవరోధాలు

**అమరావతి, జూన్ 17 (నినాదం):** మంచు మోహన్ బాబు, మంచు విష్ణు నిర్మించి నటిస్తున్న కన్నప్ప సినిమాపై సనాతన ధర్మాన్ని, హిందూ దేవి దేవతలను, బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు మనోభావాలు దెబ్బతినే విధంగా చరిత్ర, పురాణాలు, వక్రీకరించి కన్నప్ప సినిమా నిర్మించారని బ్రాహ్మణ చైతన్య రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఏపీ హైకోర్టులో రిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే వేసవి సెలవుల తరువాత హైకోర్టు మంగళవారం కన్నప్ప సినిమా కేసు ఏపీ హైకోర్టులో బెంచ్ మీదకి వచ్చింది. ఈ క్రమంలో సెంట్రల్ ఫిలిం బోర్డ్ ఆఫ్ సర్టిఫికేషన్ ముంబై తరపున అడ్వకేట్ హాజరు కావడం జరిగింది. వారి తరపున ఉన్న అడ్వకేట్ కన్నప్ప సినిమా సెన్సార్ కాకుండా గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఎన్ని అవరోధాలు అయినా సరే ఈనెల 27న సినిమా రిలీజ్ చేస్తామని తెలియజేసిన అంశంపై పత్రికల్లో వచ్చిన వార్తలను న్యాయస్థానం ముందు ఉంచారు. వెంటనే ఫిలిం సెన్సార్ బోర్డు పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమా సెన్సార్ స్క్రూట్ని కూడా కాకుండా, సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకుండా, హైకోర్టులో కౌంటర్ వేయకుండా సినిమా తేదీ ఎలా ప్రకటిస్తారని ప్రతివాది సెన్సార్ బోర్డ్ అడ్వకేట్ ను ప్రశ్నించారు. త్వరలో కౌంటర్ వేస్తామని సెన్సార్ బోర్డు పేర్కొంది. మిగిలిన ప్రతివాదులకు నోటీసులు అందినా ఎందుకు హాజరు కాలేదని, కౌంటర్ ఎందుకు వేయలేదని, కోర్టు, సెన్సార్ వారి అనుమతి లేకుండా సినిమా రిలీజ్ చేస్తే కోర్టు వారు చట్ట ప్రకారం ఏం చేయాలో అదే చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈనెల 27వ తేదీకి కన్నప్ప కేసును వాయిదా వేశారు. అదే రోజున ప్రపంచవ్యాప్తంగా కన్నప్ప సినిమా రిలీజ్ కానున్నట్టు ప్రకటించడం గమనార్హం.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మంత్రి వివేక్

**హైదరాబాద్, జూన్ 17 (నినాదం) :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు వివేక్ వెంకటస్వామి దంపతులు శాలువా కప్పి సత్కరించారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి కేబినెట్‌లో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ముచ్చటించారు. సీఎం కూడా కాకా వెంకటస్వామితో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పలు విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. రాష్ట్ర ఎకానమీకి అత్యంత కీలకమైన మైనింగ్ శాఖ బాధ్యతలను మంత్రి వివేక్ వెంకటస్వామికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించిన సంగతి తెలిసిందే. గనుల ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు కార్మికుల సంక్షేమం, ఉపాధి, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లాంటి కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించారు. వివేక్‌కు ఉన్న అనుభవం, రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శాఖలను కేటాయించారు.

## బెట్టింగ్ అప్పులతో చనిపోయిన వ్యక్తికి పరామర్శలా..
### జగన్ తీరుపై ధూళిపాళ్ల మండిపాటు

**అమరావతి, జూన్ 17 (నినాదం) :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పొన్నూరు ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వల్లే బెట్టింగ్‌లో పాల్గొని కోట్లాది రూపాయలు కోల్పోయిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుని చనిపోతే తమ ప్రభుత్వానికి సంబంధమేంటనీ ప్రశ్నించారు. మంగళవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన ఈ ఘటనకు ప్రభుత్వ వేధింపులు ఎలా కారణమవుతాయని నిలదీశారు. సత్తెనపల్లి పర్యటన దేనికోసమో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. నటనలో జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. జగన్ ప్రజల మీద ఇంకా దండయాత్ర చేస్తూనే ఉన్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. జగన్ తెరలేపిన రాజకీయ శవయాత్రకు తొలి ముద్దాయి ఆయనే అని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్, జగన్ అసత్యాలు ప్రేరేపించటం వల్లే నాగమల్లేశ్వరరావు కోట్లాది రూపాయలు బెట్టింగ్‌కు పాల్పడ్డారని చెప్పారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓట్లు వేయలేదనే అక్కసు, కోపం ప్రజలపై జగన్ వెళ్లగక్కుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఇకనైనా తన పద్ధతి మార్చుకోకుంటే తాము ఇంకా నష్టపోతామని వైసీపీ నేతలు గ్రహించాలని అన్నారు. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే కూటమి ప్రభుత్వం అసాంఘిక శక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని కోరారు. వైసీపీని ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా జగన్ తన అరాచకత్వం ఇంకా వీడటం లేదని మండిపడ్డారు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్. మహిళలు ఓట్లు వేయలేదని, ప్రజలు తనకు ప్రతిపక్ష హోదా కల్పించలేదనే అక్కసుతోనే జగన్ వ్యవహరిస్తున్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. నేరప్రవర్తన ఉన్నవారిని జగన్ ప్రోత్సహిస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. జగన్ తన హయాంలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని నడిపారని ఆరోపించారు. జగన్ తన తీరుని ప్రశ్నించినా, పోరాడినా, విభేదించినా అక్రమ కేసులు బనాయించటంతో పాటు ప్రాణాలు హరించేలా వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన జగన్ కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటం దేనికి నిదర్శనమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

**హైదరాబాద్, జూన్ 17 (నినాదం):** ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు



అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్‌లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

# ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టుల అణచివేత

**అంబేద్కర్ కోనసీమ, జూన్ 17 (నినాదం):** ఆపరేషన్ సిందూర్‌ని ప్రారంభించి టెర్రరిజం అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, యునైటెడ్ దేశాలను సందర్శించారు. ఈ బృందంలో ఎంపీ హరీష్ బాలయోగి కూడా ఉన్నారు. ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. ఐదు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపినట్లు వెల్లడించారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆ దేశాల ప్రతినిధులకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ ధన్యవాదాలు తెలిపారు. మే 24వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు వివిధ దేశాల్లో తాము పర్యటించామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ వెల్లడించారు. యునైటెడ్ నేషన్స్ పర్యటన అనంతరం ఇండియాకు చేరుకున్నామని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ఆయా దేశాలకు తాము వివరించామని అన్నారు. పాకిస్థాన్ మిలటరీ బేస్ క్యాంప్‌నకు ఇబ్బంది లేకుండా టెర్రరిస్టులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని భారత బలగాలు దాడులు చేశాయని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈ పర్యటన చేశామని చెప్పారు. న్యూయార్క్ 9/11 టెర్రరిస్ట్ దాడులను జ్ఞాపకం చేసుకుని, టెర్రరిజాన్ని అంతం చేయాలనే విషయాన్ని ఆయా దేశాల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశామని అన్నారు. తాము పర్యటించిన ప్రతి దేశంలో



భారతదేశానికి మద్దతు లభించిందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ గుర్తుచేశారు. ÷ర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాల ప్రతినిధులకు భారతదేశం అండగా ఉంటుందని చెప్పామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. యుద్ధం పరిష్కారం కాదు కానీ టెర్రరిజం అంతం చేసే ప్రణాళికలకు అందరూ సహకరిస్తున్నారని అన్నారు. భార్య బిడ్డల ముందు పహల్గామ్‌లో భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపడం నీచమైన చర్య అని... దీనినే ప్రపంచ దేశాలకు తెలియజేశామని చెప్పారు. ఇండియాతో కలసి రావటానికి ప్రపంచ దేశాలు మొగ్గు చూపాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. పాకిస్థాన్ చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలకు తెలియజేశామని... వాస్తవాలను అందరూ గ్రహించారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సామాన్యులకు, పౌరులకు ఎలాంటి హాని జరగలేదని గుర్తుచేశారు. పక్క ప్రణాళికతో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశం తనకు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు
### షర్మిల ఫోన్‌ను ట్యాప్ చేసిన గత ప్రభుత్వం చెల్లి సమాచారాన్ని అన్నకు చేరవేసినట్లు అనుమానాలు

**హైదరాబాద్, జూన్ 17 (నినాదం):** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అనేక మంది ప్రజాప్రతినిధులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్‌కు గురైనట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. తాజాగా ఆ జాబితాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా ఉన్నట్లు తేలింది. జగన్ చెల్లెలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటపడింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అత్యంత గోప్యంగా షర్మిల మొబైల్స్ ట్యాప్ అయినట్లు తేలింది. షర్మిల కోసం కోడ్ భాష ఉపయోగించినట్లు సమాచారం. షర్మిల వాయిస్ రికార్డులు అయ్యాయని, ఎవరెవరితో మాట్లాడుతుంది అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నకు (వైఎస్ జగన్) చేరినట్లు తెలుస్తోంది. షర్మిల ఎవరెవరితో మాట్లాడే వారో ప్రతీ ఒక్కరిపై నిఘా పెట్టినట్లు సమాచారం. షర్మిల దగ్గరి మనుషులను పిలిపించి ఓ సీనియర్ పోలీస్ అధికారి వార్నింగ్ ఇచ్చినట్లు గుర్తించారు. తన ఫోన్లు ట్యాప్ అవుతున్నట్లు అప్పట్లోనే షర్మిల గుర్తించారు. ఈ క్రమంలో తన ఫోన్లు ట్యాప్ విషయంలో షర్మిల వద్ద కీలక సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం వైజాగ్ ఎయిర్‌పోర్టులో ఫోన్ ట్యాపింగ్‌పై వైఎస్ షర్మిల స్పందిచనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్టేట్‌మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. అలాగే జడ్పీ చైర్‌పర్సన్ సరిత కూడా తన ఫోన్ ట్యాప్ అయ్యినట్లు తెలపడంతో ఆమె వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. తాజాగా ఏపీసీసీ చీఫ్ షర్మిల ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన పోలీసులు.. ఆమెకు నోటీసులు పంపించే అవకాశం ఉంది. షర్మిలను కూడా సాక్షిగా పరిగణిస్తూ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో షర్మిల తెలంగాణలో ఉన్న సమయంలో ఆమె ఫోన్ ట్యాప్ జరగడం.. ఆమె కదలికలను అప్పటి ప్రభుత్వం ముందస్తుగానే తెలుసుకుని అరెస్ట్ చేయడం, అడ్డుకోవడం, హౌజ్ అరెస్టులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతే కాకుండా షర్మిల ఏయే రాజకీయ నాయకుడితో మాట్లాడుతుందన్న విషయాలతో పాటు వ్యక్తిగత కాల్స్‌ను ట్యాప్ చేసి జగన్‌కు సమాచారం అందించారనే అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో షర్మిల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తే ఈ కేసులో మరి కొన్ని కీలకమైన అంశాలు బయటపడే అవకాశం ఉంది. అయితే షర్మిలను జూబ్లీహిల్స్ పోలీసులు సాక్షిగా పెట్టి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.



# రాష్ట్రాభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని



పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

# ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

**హైదరాబాద్, జూన్ 17 (నినాదం) :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్‌రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

**హైదరాబాద్, జూన్ 17 (నినాదం) :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కేసీఆర్, కేటీఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడి యాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతి పరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీ పరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తల వంచుకోవాల ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ది పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT : AT LB NAGAR, HYDERABAD.

O.S. No. 327 of 2025

Between:
Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar & Others. .. Plaintiffs.
AND
The Tahsildar, Saroornagar Mandal RR District & another. Defendants.
To.... All Concerned.

Please take notice that(1)Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar, S/o D.V. Ranganathan,(2)Dronumraju Pradyumna, S/o Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar and(3)Dronumraju Praharsha, S/o Dronu mraju Venkata Jagannadha Sitapati Sridhar, all are residents of No. MB 1 308, Astro Maisondouce, H. N. Halli Lake Road, Doddakannalli, Bangaluru 560 035, Karnataka State have filed the above numbered suit seeking to declare as surviving legal heirs of Late Smt. Dronu mraju Bhargavi as against all the concerned in respect of half share of Late Smt. Dronumfaju Bhargavi in house bearing No. 1-5-74/6/1 constructedon land bearing Plot No. 8 Northern Part in Survey Nos. 53, 54 and 55 admeasuring 200 square yards or 167.2 square meters having plinth area of 995 square feet with RCC Roof and also house bearing No. 1-5-74/6/1 constructed on land bearing Plot No. 8 Southern Part in Survey Nos. 53, 54 and 55 admeasuring 200 square yards or 167.2 square meters having plinth area of 911 square feet with RCC Roof both the houses are situated at Kothapet, Uppal Revenue Mandal(Earlier)Sa roornagar Mandal (Present), Ranga Reddy District, under LB Nagar Municipality now under GHMC,Telangana State and the case is posted to 09-07-2025. If anybody has got any objection, they may appear either in person or through advocate on or before 10-30 AM of 09-07-2025 and raise their objections if any along with relevant supporting documents, else the matter will be proceeded further and decided as per law.

(BY ORDER OF THE COURT)
T.P. ACHARYA,
Counsel for Plaintiff,
Flat No. 101, SIRI Constructions, H. No. 1-8-677/13, Padma Colony, Nallakunta, Hyderabad - 500 044...9948075567


# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన చర్లపల్లి డివిజన్ ఏఈ

కాప్రా జూన్ 17( నినాదం న్యూస్):లంచం తీసుకుంటూ జీహెచ్ఎంసి చర్లపల్లి ఏఈ బి.స్వరూప అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టు పడ్డారు. పూర్తి వివరాలు... చర్లపల్లి డివిజన్లో పనిచేసిన బిల్లులు రాసేందుకు రామ్ రెడ్డి అనే కాంట్రాక్టర్ నుంచి ఏఈ స్వరూప రూ.1.2 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో మంగళవారం కాప్రా సర్కిల్ కార్యాలయం లో సదరు కాంట్రాక్టర్ ఏఈ స్వరూపకు రూపాయలు లక్ష ఇరవై వేలు నగదు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఏఈ స్వరూపను నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో ప్రొడ్యూస్ చేస్తామని తెలిపారు. లంచం అడిగితే... టోల్ ఫ్రీ 1064 నెంబర్కు ఫిర్యాదు చేయండి ప్రభుత్వ ఉద్యోగులు వివిధ పనుల నిమిత్తం లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064లో నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే వాట్సాప్ నెంబర్ 94404 46106, ఇతర సామాజిక మాధ్యమాలలో తమ ఏసీబీ అకౌంట్లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు.



# పల్లె దవాఖాన అందిస్తున్న సేవలపై ఎన్‌హెచ్ఎస్ఆర్సీ న్యూఢిల్లీ బృందం పరిశీలన

వరంగల్ జూన్ 17 (నినాదం న్యూస్) : వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అశోక్ నగర్ -1 పల్లె దవాఖాన అందిస్తున్న వైద్యసేవల పై నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ న్యూఢిల్లీ బృందం పరిశీలన చేసింది. దేశంలో కొన్ని వైద్య ఉప కేంద్రాలను ఎంపిక చేసి నాణ్యత వైద్య , అత్యుత్తమ సేవలు అందించిన సెంటర్లకు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా అశోక్ నగర్ ఎస్ సెంటర్ను ఎంపిక చేసినట్లు వైద్య బృందం తెలిపింది. ఉప కేంద్రం ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలు గర్భిణీ స్త్రీల సేవలు ప్రసవానంతర సేవలు కుటుంబ నియంత్రణ సేవలు వ్యాధి నిరోధక టీకాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్,టిబి,లెప్రసీ మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు ఫైలేరియా లాంటి కార్యక్రమాల మీద సేవలు అందుచున్న విధానాన్ని న్యూఢిల్లీ బృందం వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య ఉప కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల గురించి,ప్రజలకు అందుతున్న నాణ్యత ఆరోగ్యసేవలు, అమలవుతున్న తీరు గురించి స్థానిక వైద్యులను, ఏఎన్ ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆరోగ్య సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడానికి, అందించాల్సిన సేవల గురించి న్యూఢిల్లీ బృందం పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమం మంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ రాకేష్, నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ అర్చన నేషనల్ హెల్త్ మిషన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. రాజయ్య ,ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి ,హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి,ఏఎన్ ఎంలు సునీత, రమాదేవి, రమ్య, విజయ, విజయ రాణి భార్గవి, హెల్త్ అసిస్టెంట్ ,రాంప్రసాద్ రెడ్డి ,గొడిశాల భాస్కర్ ఆశాలు భారతి, కవిత, కౌసల్య, శ్రీలత ,సుజాత, కావేరి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.




SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్- 05172 (హైదరాబాద్)
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్, కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్ పైన, కోఠి, హైదరాబాద్-500095. ఫోన్: 040-24651352. ఈ-మెయిల్: sbi.05172@sbi.co.in

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

LOAN ACCOUNT NOs: 37594084242, 37629743858 & 40322628216

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన చరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా భౌతికముగా స్వాధీనం చేసుకొని బ్యాంకుకు రావలసిన బకాయిలు ... తేది 31.01.2025 ప్రకారం 16.06.2025 నాటికి రూ.34,07,315/- ... + 17.06.2025 నుండి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ... రుణగ్రహీత(లు) మెస్సర్స్ ఎస్ ఎస్ శ్రీ ఫుడ్స్ (ప్రతినిధిగా ప్రొప్రయిటర్- శ్రీమతి జె సత్యవతి), ప్లాట్ నెం: 115, ... కుత్బుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా, పిన్: 500055 ... 23.06.2025న "ఎక్కడ ఏలా ఉంది" "ఏది ఏలా ఉందో" మరియు "అక్కడ ఏముందో అదే" ప్రాతిపదికన తేది: 23.06.2025న అమ్మబడును.

తెలిసిన ఛార్జీలు రుణభారాలు ఏమైనా ఉంటే వాటితో చరాస్తి యొక్క సంక్షిప్త వివరణ

అస్తి ఐడి (SBIN005052025)
బిస్కెట్ యొక్క తయారీలో ఉపయోగించే మెషిన్ & ఎక్విప్‌మెంట్

| క్ర.సం. | మెషిన్ రకము & పరిమాణం | సరఫరాదారు పేరు | కొనుగోలు తేది |
|---|---|---|---|
| 1 | SPIRAL MIXER 30/50 | CLASSIC ENGG | 06.04.2018 |
| 2 | PLANETRY MIXER 100 QTY | CLASSIC ENGG | 06.04.2018 |
| 3 | COOKIES DROPPING MACHINE, 7 NOZZLE | CLASSIC ENGG | 06.04.2018 |
| 4 | NON ELECTRICAL ROTRAY RACK OVER 336 B | CLASSIC ENGG | 30.03.2018 |
| 5 | SUGAR GRINDER 5 HP | — | — |
| 6 | SINGLE DOOR REFRIGERATOR – HAIER 190 LTRS (HRD 1903/2019) | HAIER | 2019 |
| 7 | BISCUIT TRAYS, STANDS, WORKING TABLES, OFFICE TABLE, CHAIRS, STEEL ALMIRA & OTHER ITEMS | LOT | — |

రిజర్వ్ ధర: రూ. 7,95,000/-, బయానా: రూ. 79,500/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 5,000/-
వేలం తేదీ: 23.06.2025న మధ్యాహ్నం: మ. 1.00 గం.ల నుండి మ. 3.00 గం.ల వరకు.
బయానా చివరి తేదీ: 23.06.2025న మ. 12.00 గం.లు.

గమనిక: 1) ఇ-వేలంలో పాల్గొనే ముందు బిడ్డర్లు ... 2) ... 3) ... 4) ...

ఇ-వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ద్వారా వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com లో నిర్వహించబడుతుంది. ... https://www.baanknet.com లో ... మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన వర్చువల్ వాలెట్లో ఇ-వేలం వెబ్‌సైట్లో తమను తాము నమోదు చేసుకున్నారని మరియు ధరఖాస్తును డిపాజిట్ చేయాలని నిర్ధారించుకోవాలి. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్‌పై నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు https://www.baanknet.comవెబ్‌సైట్‌ను సందర్శించవచ్చును. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, https://www.baanknet.comవెబ్‌సైట్‌లో అందించిన లింక్‌ను చూడండి. మరిన్ని వివరాల కోసం దిగువ అధికారిని సంప్రదించండి:
శ్రీమతి కె సరళ కుమారి కె, చీఫ్ మేనేజర్-9292855645, శ్రీ ఆర్ లోగనాథన్, మేనేజర్-9840589762.

తేదీ: 17.06.2025,
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి,
ఎస్‌బిఐ, ఎస్ఎఆర్‌బి, కోఠి, హైదరాబాద్


# అక్రమ నిర్మాణంపై ఉదాసీనత

- వే బ్రిడ్జి నిర్మాణం నిలుపుదలలో మీనమేషాలు
- మొక్కుబడిగా పరిశీలన
- నోటిమాటలకే పరిమితం.. చర్యలు శూన్యం
- చేతులెత్తేసిన స్థానిక అధికారులు
- జిల్లా స్థాయి అధికారులైనా పట్టించుకునేనా ?
- అధికారుల తీరుపై విమర్శలు

**మంగపేట, జూన్ 17 (నినాదం న్యూస్):** అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాన్ని నేలమట్టం చేస్తాం. ఇదీ పంచాయతీ అధికారులు చెప్పే మాట. కానీ క్షేత్రస్థాయిలో తీసుకునే చర్యలు మాత్రం శూన్యం. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నా సంబంధిత అధికారులు బాధ్య తగా వ్యవహరించడం లేదు. పై అధికారుల వత్తిళ్ళా లేక కాసులకు కక్కుర్తి పడడమా అన్నది ఏదైందీ తెలియదు కాని అక్రమ నిర్మాణంకు అడ్డుకట్ట వేయలేకపోవడంతో కొంత మంది అధికారుల తీరు అక్రమంగా వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన వారికి కొమ్ముకాస్తున్నట్లు కనిపిస్తుందని విమర్శలు వినవస్తున్నాయి.

**రహదారి ఆక్రమించినా...**
మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో మామిడిగూడెం సమీపంలో ప్రభుత్వ స్థలంలో రోడ్డు ప్రక్కనే కనీసం రోడ్డు మార్జిన్ కూడా వదిలిపెట్టకుండా నిభంధనలకు విరుద్ధంగా వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ( టీజీఎండీసి ) ఏర్పాటు చేస్తుందని తెలుస్తుంది. సదరు వే బ్రిడ్జి నిర్మాణం జరిగే ప్రాంతంలో కొంత భాగం పంచాయతీ రాజ్ ( పీ.ఆర్ ) రోడ్డుకు సంబందించిన స్థలంగా స్పష్టంగా కనబడుతున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా యధేచ్చగా ఆక్రమించి వే బ్రిడ్జి నిర్మాణం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో వే బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్న వారు వే బ్రిడ్జి నిర్మాణం కోసం మల్లూరు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అంతే కాక వే బ్రిడ్జి నిర్మిస్తున్న ప్రదేశం ప్రభుత్వ స్థలం కాగా ఈ స్థలాన్ని తాము ఎవరికి అప్పజెప్పలేదని రెవెన్యూ అధికారులు చెపుతున్నారు.

**ఎన్‌వోసీ లేకుండానే ...**
ఏదైనా గ్రామ పంచాయతీ పరిధిలో ఇండ్లు కానీ, భవనాలు కానీ, ఏవైనా నిర్మాణాలు నిర్మించాలంటే గ్రామ పంచాయతీ జారీ చేసే నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ( ఎన్‌వోసీ ) తప్పని సరి. గ్రామ పంచాయతీ అనుమతి ( ఎన్‌వోసీ ) లేకుండా నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధం. గ్రామ పంచాయతీ పరిధిలో ఇల్లు, భవనం, మరే ఇతర నిర్మాణాలు చేపట్టాలన్నా వాటిని నిర్మించాలనుకునే వారు ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేయాలి. అయితే మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో మామిడిగూడెం సమీపంలో వే బ్రిడ్జి నిర్మిస్తున్న వారు నిభంధనలను తుంగలో తొక్కి వే బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నా సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం విమర్శలు తావిస్తుంది.



**జిల్లా స్థాయి అధికారులైనా పట్టించుకునేనా?...**
మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెం సమీపలో ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన విషయం స్థానికుల నుండే కాకుండా పత్రికల ద్వారా తెలిసినా స్థానిక అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోలేదని తెలుస్తుంది. అనుమతులు లేకుండా చేపట్టిన వే బ్రిడ్జి నిర్మాణం నిలుపుదల విషయంలో స్థానిక అధికారులు చేతులేత్తేసినట్లే కనిపిస్తుంది. వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన వారు స్థానిక అధికారులను మచ్చిక చేసుకున్నారా లేక స్థానిక అధికారుల మాటలను ఏ మాత్రం లెక్క చేయడం లేదా అని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ పట్టించుకుంటే కానీ అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టిన వే బ్రిడ్జి నిర్మాణం నిలిచేలా లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు, ఇప్పటికైనా మన అధికారులు ఎలాంటి చర్యలీ తీసుకుంటారో చూడాలి మరి.


Unity Small Finance Bank Limited
UNITY Small Finance Bank
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. శ్రీనివాస కూరగాయల హోల్‌సేల్ మరియు రిటైల్, 2. జె సైదులు, 3. జినుకల స్వప్న, రుణ ఖాతా సంఖ్య: USFBHYDLOAN000005009191 స్వాధీనత రకం: భౌతికముగా స్వాధీనత తేదీ:- 12-06-2025 | డిమాండ్ నోటీసు తేదీ 11-11-2024. మొత్తం 06-11-2024 నాటికి రూ.28,52,278.86/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల యాభై రెండు వేల రెండు వందల డెబ్బై ఎనిమిది మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| తనఖా పెట్టిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: భూధన్ పోచంపల్లి మున్సిపాలిటీ (బ్లాక్ నెం.8, మజీద్ ఏరియాలోని) పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్‌సబ్ జిల్లా బీబీనగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, భూదన్ పోచంపల్లి గ్రామం మరియు మండలం, రజక్‌వాడ వద్ద ఉన్న 575.168 చ.మీ.లకు సమానమైన 688 చ.గ.ల విస్తీర్ణము (4 సంవత్సరాల వయస్సు గల భవనము మరియు ఎసి షీట్ రూఫ్ ఏరియాతో 126 చ.అ.లతో పాటు) ఒక గది మరియు ఓపెన్ యార్డ్ కలిగి ఉన్న నెం. 8-179/1 (పాతది) కొత్త ఇం.నెం. 8-179ఎ1 (కొత్తది) (పిటిఐ నం.1258203749) గల గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: గోరుకాంతి చందయ్య యొక్క ఇంటి నెం.8- 179. దక్షిణం: చేరాల బస్వాయ యొక్క ఇంటి నెం.9-14. తూర్పు: 12' వెడల్పు రోడ్డు. పశ్చిమం: 12' | |
| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
| 1. సుధా రాణి బౌటిక్యూ అండ్ ఎంబ్రాయిడరింగ్ వర్క్స్ 2. మాసాపేటి సుధారాణి 3. మాసాపేట చంద్ర ప్రకాష్ రుణ ఖాతా సంఖ్య: - USFBHYDLOAN000005015852 స్వాధీనత రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ:- 11-06-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025. మొత్తం: 03/02/2025 నాటికి రూ. 37,35,366.30/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల అరవై ఆరు మరియు పైసలు ముప్పై మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| తనఖా పెట్టిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్, చిలకలగూడ వద్ద ఉన్న 58.3 చ.గ.లు లేదా 47.84 చ.మీ.ల విస్తీర్ణము గల నెం. 11-4-358 (పిటిఐ నంబర్ 1181103388) (పాత నంబర్ 8522) కు సంబంధించి నివాస 2/3వ అవిభాజ్య వాటా యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: మార్గం. దక్షిణం: టి. బ్రమయ్య ఇల్లు. తూర్పు: మార్గం. పశ్చిమం: రోడ్. | |
| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
| 1. వంగపల్లి శివ కుమార్ 2. వంగపల్లి ధన లక్ష్మి రుణ ఖాతా సంఖ్య: USFBHYDLOAN000005012370 స్వాధీనత రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ:- 11-06-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10/02/2025. మొత్తం: 03/02/2025 నాటికి రూ. 1,00,00,113.22/- (రూపాయలు ఒక కోటి నూట పదమూడు మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు |
| తనఖా పెట్టిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: స్థిరాస్తి యొక్క వివరణ-1: శ్రీ వంగపల్లి శివకుమార్‌కు చెంది ఉన్న/సొంతమై ఉన్న రంగారెడ్డి జిల్లా పిన్ కోడ్ 501512, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, హయత్‌నగర్, అనాజ్‌పూర్, టాలీవుడ్ గార్డెన్స్, సర్వే నెం.లు 229, 230, 232, 233, 234, 235, 237, 243, 263 మరియు 264, లలోని 334.4 చ.మీ.లకు సమానమైన 400 చ.గ.ల మొత్తం విస్తీర్ణములో ఒక్కొక్క ప్లాట్ 200 చ.గ.ల విస్తీర్ణము కలిగి ఉన్న ప్లాట్ నెం.702 మరియు 703 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: ప్లాట్ నం. 701 దక్షిణం: ప్లాట్ నం. 704 తూర్పు: ప్లాట్ నం. 708 & 709 పశ్చిమం: 33'-0' వెడల్పు రోడ్డు స్థిరాస్తుల వివరణ - 2 శ్రీమతి వంగపల్లి ధనలక్ష్మీకి చెంది ఉన్న/సొంతమై ఉన్న రంగారెడ్డి జిల్లా పిన్ కోడ్ 501512, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి గ్రామం, ఎలిఫ్యాంట్ ఎన్‌క్లేవ్ ఎ-బ్లాక్, వార్డు నెం.2, సర్వే నెం.లు 753 754, 755, 757, 758, 759, 760 మరియు 761యొక్క భాగములోని కట్టుబడి ప్రదేశము 1780 చ.అ.లు ((గ్రౌండ్ ఫ్లోర్ 890 చ.అ.లు + మొదటి అంతస్తు 890 చ.అ.లు), 167 చ.గ.లు లేదా 139.6 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 176లోని ఇం.నెం. 8-5-176/ఎ/1 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు దక్షిణం: ప్లాట్ నెం-175 తూర్పు: ప్లాట్ నెం-159 పడమర: 30' వెడల్పు రోడ్డు | |

తేది: 18/06/2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# 59 జీవో ప్రకారం స్టైఫండ్ ఇవ్వాలి



**చేవెళ్ల జూన్ 17(నినాదం న్యూస్):** ప్రభుత్వం జారీ చేస్తున్న ఉత్తర్వు జీవో నెంబర్ 59 ప్రకారం స్టైఫండ్ చెల్లించాలని, మెడికల్ విద్యార్థులు ధర్నా చేపట్టారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం జీవో నెంబర్ 15 ఉత్తర్వుల ప్రకారం నెలకు 25 906 రూపాయలను గత మూడు నెలలుగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజ్ ముందున ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో 150 50 మంది ఔసర్జన విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## డాక్టర్.ఊర రామ్మూర్తి యాదవ్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17 (నినాదం న్యూస్):** రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని ప్రముఖ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో రైతు భరోసా 9 వేల కోట్లను రైతుల ఖాతాలో 9 రోజుల్లో జమ చేయడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు కోటి 49 లక్షల ఎకరాల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు భీమా రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 8 లక్షల వేల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తూ ప్రజలను ఆదుకుంటుందని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో 50 వేల ఉద్యోగాలను అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విద్యా, వైద్యంకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉంటున్నారని తెలిపారు. సన్న బియ్యం పంపిణీతో కొత్త చరిత్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసింది అన్నారు. ఫోన్ టాంపరింగ్ ఈ ఫార్ములా కార్ రేస్ లతో బి ఆర్ ఎస్ పార్టీ సతమతమవుతుందని ఆరోపించారు. టిఆర్ఎస్ త్వరలో రద్దు కావడం జరుగుతుందని లేదా మరో పార్టీలో విలీనం చేయడం ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల అవినీతి జరిగిందని దానికి నిదర్శనం కిందిస్థాయి ఏఈ లే 200 కోట్ల అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలతో సహా బట్టబయలైందని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పటేల్ రమేష్ రెడ్డి పర్యాటక రంగంగా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాకు 10కోట్లతో ఉండ్రుగొండ పిల్లలమర్రి వంటి పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీల నుంచి 4కి మంత్రులుగా చేయడంతో పాటు స్పీకర్ పదవి సైతం ఎస్సి కి కేటాయించిందని అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ ఎస్టీల కేటాయించిందని తెలిపారు. 5ఎమ్మెల్సీలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సమస్త స్థానం కల్పించిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్ వల్దాసు దేవేందర్, ఫరూక్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్ బంటు చొక్కాయ్య, అంజయ్య, పిల్లల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్టలో గుప్త నిధుల కోసం అక్రమ తవ్వకాలు

## లింగాలకుంట వద్ద అనుమానాస్పద చొరబాట్లు అధికారుల మౌనం

**కీసర, జూన్ 18, (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసరలో పరమ పవిత్రంగా భావించే కీసర గుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ వెనుక భాగంలో ఉన్న లింగాలకుంట వద్ద అనుమానాస్పద త్రవ్వకాలు కలకలం రేపుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం రహస్యంగా త్రవ్వకాలు జరిపినట్లు అక్కడి దృశ్యాలు సూచిస్తున్నాయి. ఆలయానికి కొద్దిదూరంలో ఉన్న లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కొన్ని అడుగుల మేర భూమిని త్రవ్విన ఆనవాలు కనిపించాయి. త్రవ్వకాల్లో ఉపయోగించినట్లు భావించే ఓ మట్టి కుండ, ఎర్రని గుడ్డ, పసుపు, నీళ్ల బాటిల్ వంటి వస్తువులు అక్కడే విడిచిపెట్టడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ప్రాచీన కాలానికి చెందిన ఈ క్షేత్రానికి ప్రత్యేక స్థానం ఉంది. పురాణాల ప్రకారం, సాక్షాత్తు శ్రీరాముడే ఇక్కడ లింగాన్ని ప్రతిష్టించాడని చెబుతారు. గతంలోనూ ఇక్కడ గుప్తనిధుల కోసం త్రవ్వకాలు జరిగాయని చెబుతూ వార్తలు వెలుగులోకి వచ్చిన సందర్భాలు ఉన్నా యి. తాజాగా మళ్లీ ఇదే ఘటన పునరావృతం కావడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం గమనార్హం. ఆలయ ప్రాంగణంలో ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలు జరుగుతున్నా, వాటిని అడ్డుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



# ప్రజల మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

## సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి



**కుద్బుల్లాపూర్ జూన్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ బాచుపల్లి పరిధిలోని 18 వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ రోడ్ నెం.7A' రోడ్ నెం .7B సీసీ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కొలను హనుమంత రెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి కావాల్సిన 35 లక్షల నిధులు మంజూరు చేయించి మంగళ వారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం కాలనీ వాసులు కొలను హనుమంత రెడ్డిని శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు కాలనీ కొరకు మరి కొన్ని మౌలిక సదుపాలయ కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కా జిగిరి సెక్రటరీ కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ రాజేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు షబీర్, శ్రీనివాస్, కావ్య, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, జితేందర్ రెడ్డి, రాజ్ కుమార్, హనుమంత్, నవీన్ కుమార్, జిత్తు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్ అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో

# సిడిపిఓ రేణుక ఆధ్వర్యంలో బడిబాట



**కుత్బుల్లాపూర్, జూన్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఏఎల్ఎం ఎస్ సి సభ్యులు, వాడు కమిటీ సభ్యులు చిన్నారుల తల్లుల తో కలిసి అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రేణుక మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాలతో అమ్మ మాట అంగన్వాడీ బడిబాటను ప్రతి అంగన్వాడీ కేంద్రంలో విజయవంతం గా నిర్వహించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులు గర్భిణీ స్త్రీల కోసం ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారంను సక్రమంగా అందజేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి చిన్నారులను తల్లి ప్రేమను అందిస్తూ ఆటపాటలతో వారిని ప్రోత్సహిం చాలని సిడిపిఓ వివరించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే వయసున్న ప్రతి చిన్నారిని స్థానిక అంగన్వాడి కేంద్రాలకు పంపించే విధంగా తల్లులకు అవగాహన కల్పించాలని వివరించారు.

# ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థులను ఆకర్షించాలి


## బడిబాటతో విద్యార్థుల నమోదు పెంచాలి : డిఈఓ బొల్లారం బిక్షపతి

**నల్లగొండ ప్రతినిధి జూన్ 17 (నినాదం న్యూస్):** ఆధునిక బోధనా పద్ధతులతో విద్యార్థులను ఆకర్షించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆదేశించారు. మంగళవారం మండలంలోని దిలావర్పూర్, ఇంద్రానగర్, దామరచర్ల లలోని పాఠశాలలు, భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయ శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలు ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అమలుపరచాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన మెనూ విధిగా అమలు పరచాలని వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని ఆదేశించారు. కొన్ని పాఠశాలల్లో ఏకరూప దుస్తులు అందనందున సంబంధిత అధికారులను మందలించారు. పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు ఏకరూప దుస్తులు ప్రతి విద్యార్థికి చేరి తల్లిదండ్రుల సూచనలనుఅమలుపరిచి ఆహ్లాదకరమైన తరగతి వాతావరణంలో అభ్యసన ప్రక్రియలు అమలు పరచాలని తెలిపారు. దామరచర్ల లోని భవిత కేంద్రం ఆధునీకరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవిత కేంద్రంలో కృత్యాధార బోధన ద్వారా విలీన విద్య పొందాలని, ప్రతివారం ఫిజియో థెరపీ క్యాంపు నిర్వహించి తల్లిదండ్రులు ఇంటి వద్దనే నిర్వహించే విధముగా తర్ఫీదులు ఇవ్వాలని పేర్కొ న్నారు. వారి వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేతావత్ సైదా నాయక్, బండా వెంకటరెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, వీరయ్య, రవి లక్ష్మమ్మ ఉన్నారు.

సంపాదకీయం

# అప్పులు...కేసులు... దబాయింపులు!




ఉమ్మడి ఏపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఏపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్ఎస్ లేదా బిఆర్ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఏపిని సర్వనాశనం చేసి, అప్పులు అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు. ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. డీపీఆర్ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. విదారిన్యరంగా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్పు ఇతరులు పాలనకు పనికిరాన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసురుతూ వచ్చారాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోణం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసురుతున్నారు. సవాళ్లు విసిరితే ఏక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మంది మార్బలన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటు న్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోక్‌పాల్ లాంటి సంస్థలే శరణ్యం. ఈ దిశగా అడుగులు పడాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

# చమురు ధరలపై తీవ్ర ప్రభావం

**పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం**

**మరింతగా పెరగనున్న రూపాయి మారకం**




**న్యూఢిల్లీ, జూన్ 17 (నినాదం) :** పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చముఉ ధరలు పెరిగే ప్రమాదం ఉంది. అందేకాకుండా డాలర్ మారకం కూడా పెరిగే ప్రమాదం ఉంది. అలాంటి సంకేతాలు కూడా అందుతున్నాయి. ఇరాన్ కనుక పట్టుదలకు పోతే చమురు రవాణాకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం, రూపాయి పతనం ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటి ప్రభావం ధరలపై పడుతోంది. తద్వారా సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. సజావుగా ఉన్నప్పుడే దిద్దుబాటు చర్యలు ఉంటాయా అన్నది అనుమానంగానే ఉండేది. ఇప్పటికే ధరలు అదుపులోకి రావడంలేదు. నిరుద్యోగం తీండం లేదు. రూపాయి విలువను కాపాడే ప్రయత్నాలు జరగడం లేదు. నేలవిడిచి సాము చేస్తున్న చందంగా కేంద్రం చర్యలు ఉంటున్నాయి. నిజానికి చైనాను చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అధిక జనాభాను ఉపయోగించుకుని వస్తూత్పత్తిని పెంచుకుని ప్రపంచ మార్కెట్ పెంచుకునే ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే గత పదేళ్లుగా మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏనాడూ రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. అందుకే డాలర్ ముందు రూపాయి తేలిపోతోంది. రోజురోజుకూ విలువ కోల్పోతూ తన రికార్డును తానే బద్దలుకొడుతోంది. ఇటీవల రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే.. రూ.87కు చేరువలో ఉంది. సమీపకాలంలో రూపాయి విలువ మరింత పతనం కావచ్చునని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. చమురు ధరలు పెరిగితే ఇది మరింత పతనం కావచ్చు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఇదే సూచిస్తున్నాయి. అయినా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మాత్రం కొత్తంగా ఏయే పన్నులు వేయవచ్చో.. వేటిని జివిస్టీ కిందకు తీసుకుని రావవచ్చో అన్న ఆలోచనలో ఉన్నట్లుగా ఉంది. యూపిఐ పేమెంట్లపై సర్‌ఛార్జ్ విధిస్తారన్న వాదనలు బలంగా ముందుకు వచ్చాయి. కానీ తీవ్ర విమర్శలు రావడంతో.. అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది. 2014లో ఎన్నికల ప్రచారంలో మోదీ రూపాయి పతనం గురించి చేసిన వ్యాఖ్యలు అందరూ గుర్తుకు తెచ్చుకోవాల్సిన తరుణమిది. దేశ రక్షణ గురించి గానీ, రూపాయి పతనం గురించి గానీ మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి పట్టింపు లేదని మోదీ అప్పట్లో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు, ఆయన ప్రధాని కావాలని కోరుకున్న ప్రముఖులంతా రూపాయి పతనం మీద చేసిన వ్యాఖ్యలు అప్పుడే మరచిపోలేం. ఎందుకంటే రూపాయి పతనం అప్పటి కన్నా వేగంగా పతనం అవుతోంది. అప్పట్లో రూపాయి గురించి గుండెలు బాదుకున్న వారంతా ఇప్పుడు ఎందుకో నోరువిప్పడం లేదు. ఇప్పుడు రూపాయి పతనం ఎంతగా పడిపోతున్నా ఎందుకనో మన మౌనముని మోడీ మాత్రం నోరు విప్పడం లేదు. మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ దెప్పి పొడిచిన మోడీ ఇప్పుడు తాన అతి పెద్ద మౌనము నిగా మారారు. రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో ఆర్థిక నిపుణుల్లో ఆందోళన నెలకొంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దిద్దుబాటు చర్యలేవీ ఫలితాలు ఇవ్వడం లేదు. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మోదీ ప్రభుత్వానికి ఈ విషయమే పట్టని.. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. రూపాయి విలువ తగ్గిపోతోంది కాబట్టి మన జేబులో డబ్బు ఎక్కువగా ఖర్చు చెయ్యాల్సి వస్తోంది. అందువల్ల దిగుమతులపై సుంకాలు విధిస్తే సరిపోతుందన్న భావనలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇదొక్కటే సరిపోదు. మనదేశ ఎగుమతులు పెరగాలి. మన మార్కెట్ పెరగాలి. మన వస్తువులు ప్రపంచాన్ని తాకాలి. అప్పుడే రూపాయికి బలం చేకూరుతుంది. మేకిన్ ఇండియా నినాదంగా మారడంతో వస్తూత్పత్తి పడిపోయింది. కార్మికులు పనులు లేకుండా పస్తులు ఉంటున్నారు. అందుకే గత పదేళ్ళలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో నెలకు రూ.10 వేలు సంపాదిం చేవారు సంసరాన్ని ఈడ్చుకుని వచ్చేవారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో నెలకు దాదాపు రూ.50వేల దాకా సంపాదించాలి. ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా అంటే లేదు. కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు, మధ్య తరగతివారు, సామాన్యులే. పదేళ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 87 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో విదేశాలకు వెళ్లే విద్యార్థులకు చదువులు భారంగా మారాయి. ఇదివరకు కూరగాయలు కొంటే 100 రూపాయలకి సంచినిండేది, ఇప్పుడు 500 రూపాయలు పెట్టినా నిండట్లేదు. ఒక్క కూరగా యలే కాదు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యావసరం ధరా పెరుగుతూనే ఉంటుంది. పప్పుల ధరలు 250కి కిలోగా ఉన్నాయి. యుద్ధభయాలు ఇలాగే ఉంటే ధరలు మరింత పెరగడం ఖాయం. రూపాయి పతనం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బాగా పెరుగుతాయి. మనం విదేశాల నుంచి చమురును ఎక్కువగా కొంటున్నాం, భారీగా చెల్లింపులు జరుపుతున్నాం కనుక విలువ ప్రభావం ఇక్కడ అధికంగా ఉంటుంది. చమురు రవాణా ఆగిపోతే మన అవసరాలకు ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి రావచ్చు. కోడిగుడ్డు ఒక రూపాయి నుంచి గత సంవత్సరం 5 రూపాయలు అయ్యింది. ఈ సంవత్సరం 7 రూపాయలు అయ్యింది. కోళ్ల దాణా, కరెంటు ఖర్చు, కూలీ వేతనాలు, నిర్వహణ ఖర్చులు, రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది. ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా బలమైన అడుగులు పడకపోతే, భారతదేశం మరింతగా నష్టపోవడం ఖాయం. మన ఎగుమతులను, ఉత్పాదకత సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి. దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయి స్థిరీకరణ చేయవచ్చు. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ సంస్థలు నెలకొల్పి, ఉన్నవాటి సామర్థ్యాన్ని ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి. దిగుమతుల్లో ప్రముఖపాత్ర వహిస్తున్న ఇంధన అవసరాల కోసం దేశీయ సంస్థల్ని పురికొల్పి, ఎక్కువ ఉత్పత్తిని సాధించాలి. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఉత్పాదకతను పెంచడం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలి. మనకు సహజవనరులతో పాటు, మానవ వనరులు విశేషంగా ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని వస్తూత్పత్తిని పెంచుకుంటే తప్ప ముందుకు సాగలేం.

# పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తత

**జి7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు**

**హుటాహుటిన స్వదేశం యూఎస్‌కు ట్రంప్**



**వాషింగ్టన్, జూన్ 17 (నినాదం) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వదేశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ–57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి–2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన టైఫూన్ జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ–57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

# ట్రంప్ తీరుతో అమెరికాలో అనిశ్చితి...!

**ఇప్పటికీ తేరుకోలేక పోతున్న భారత విద్యార్థులు**

హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడ వెల్లడవుతోంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం సంక్షోభంలోకి నెడుతోంది. దీనికితోడు ఏరివేత కార్యక్రమాలు, ఆంక్షలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఆందోళనలు వస్తున్నా ట్రంప్ లెక్క చేయడం లేదు. లాస్‌ఎంజిల్స్ ఆందోళనలను సైన్యంతో అణిచివేయించారు. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. అభివృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతుల చేపట్టాక ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడి ప్రగాఢంగా చెప్పారు. పౌరహక్కుల చట్టమే లేకపోతే ప్రజాస్వామ్యం గురించి, సమన్యాయపాలన గురించి, పౌరసమానత్వం గురించి ప్రపంచానికి నీతులు చెప్పే నైతిక అర్హతే అమెరికాకు ఉండేది కాదు. అవకాశాల సీమగా ఇప్పటికీ అమెరికాను పరిగణిస్తూ ప్రతి ఏటా దాదాపు లక్షల మందికి పైగా ప్రజలు అక్కడికి వెళుతున్నారు. 2021–24 మధ్య సగటున ఏడాదికి 24లక్షల మంది అక్కడికి చేరుకున్నారు. 1965 నుంచి చూస్తే క్రమేపీ లాటిన్ అమెరికా, ఆసియా నుంచి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. మొత్తం వలసదారుల్లో 50 శాతం వారే ఉన్నారు. ఇంతగా వెళుతున్న వారందరికీ అక్కడ సమభావనతో సమాజంలో స్వాగతం లభిస్తోందనీ ఇప్పటికీ చెప్పలేం. ఎన్నోరూపాల్లో శ్వేతజాతి ఆధిక్యతా ధోరణులు ఎదురవుతున్నాయి. వలసల చరిత్రలోని విషాదాలనూ రాజకీయాలనూ జాతి ఆధిక్యతా ధోరణులనూ తెలుసుకుంటేనే ట్రంప్ విధానాల నేపథ్యమూ అర్థం అవుతుంది. అమెరికా ఆధిక్యత కూ శ్వేతవర్ణానికీ పెద్దపీట వేయాలనే తర్కానికీ ట్రంప్‌తో మళ్లీ ఊపువచ్చినా దాని మూలాలు ఇప్పటివి కావు! ఆధిపత్య భావజాలాలపై ఆధారపడిన జాతీయవాదాలు ఎక్కడైనా నిలువరించాల్సిందే.

# అంతర్జాతీయ విహార దినోత్సవం పరవశించే పర్వదినం

**జూన్ 18...అంతర్జాతీయ విహార దినోత్సవం**



ప్రతి సంవత్సరం జూన్ 18న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ విహార దినోత్సవం ఒక చిరస్మరణీయమైన సందర్భం. ఇది కుటుంబ స భ్యులు, స్నేహితులు, సహచరులతో కలిసి ప్రకృతి మధ్య సుఖంగా గడిపే అవకాశాన్ని కల్పించే పర్వ దినం. ప్రకృతిలో మనుషుల అనుబంధాన్ని, విశ్రాంతిని, ఉల్లాసాన్ని ప్రతిబింబించే ఈ దినోత్సవం, వాస్తవానికి మన ఆరోగ్యానికి, భావోద్వేగాలకు, సమాజానికి విశేషంగా ఉపయోగపడే ఒక ప్రకృతి పండుగ లాంటిది. ఈ దినోత్సవం వెనక ఉన్న చరిత్ర స్పష్టంగా లిఖితంగా లేనప్పటికీ, 19వ శతాబ్దం నుంచే పాశ్చాత్య దేశాల్లో వేసవి కాలంలో కుటుంబాలు, స్నేహితులతో కలిసి పచ్చిక బయళ్లలో భోజనం చేస్తూ సమయం గడిపే సంప్రదాయం ప్రారంభమైంది. అప్పటి నుంచే ఇది ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ప్రజల జీవనశైలిలో భాగమైపోయింది. విహార దినోత్సవానికి అనేక ప్రకృతి నిర్మిత ప్రయోజనాలున్నాయి. ఆధునిక జీవితపు యాంత్రికత మధ్య ఒత్తిడిని తగ్గించేందుకు, ప్రకృతిలో ఒక రోజు గడిపితే మనసుకు ప్రశాంతత కలుగుతుంది. తాజా గాలిని పీల్చడం, పచ్చదనాన్ని వీక్షించడం, పక్షుల కిలకిల ధ్వనులను వినడయ విహారాలు మన ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే కాక, కుటుంబ బంధాలను బలపరిచే, మానవ సంబంధాలకు ఉత్సాహాన్ని అందించే వినూత్న మార్గంగా నిలుస్తాయి. ఈ రోజును సార్థకంగా చేసుకోవాలంటే, పార్కులు, సరస్సుల తీరాలు, జలపాతాలు, పర్వత ప్రాంతాలు వంటి పచ్చని ప్రదేశాలను ఎంచుకోవాలి. ఇంట్లోనే తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకెళ్లి ప్రకృతి సన్నిధిలో భోజనం చేయడం ఒక విశిష్ట అనుభవం. ఆటలు ఆడటం, పుస్తకాలు చదవటం, గానం చేయడం, పిల్లలతో సమయాన్ని గడపటయ అంతేకాదు, ఈ సందర్భాన్ని పర్యావరణ జాగ్రత్తల కోసం ఉపయోగించు కోవాలి. ప్లాస్టిక్ వాడకం నివారించాలి, శుభ్రత పాటించాలి, చెట్లను నాటి ప్రకృతికి కృతజ్ఞత తెలియ జేయాలి. విహారం అనేది చిన్న విరామం, నిత్య జీవిత ఆందోళనల నుంచి విముక్తి పొందే మార్గం. ఇది పర్యటన కన్నా మరింత సహజమైన, స్వేచ్ఛానుభూతిని కలిగించే అనుభవం. సాంకేతికత మధ్య చిక్కుకు పోయిన ఆధునిక మానవుడు సహజత్వాన్ని తిరిగి గుర్తు చేసుకునే అద్భుతమైన అవకాశం ఇది. ఈ దినోత్సవం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రకృతితో మమేకమై, జీవితాన్ని హర్షభరితంగా ఆవిష్కరించుకోవచ్చు. ఈ రోజును కుటుంబ సమేతంగా, ప్రకృతి మధ్యలో గడిపితే, కేవలం మధుర జ్ఞాపకాలు మాత్రమే కాదు, జీవన శైలిలో ఒక మేలైన మార్పు కూడా ఏర్పడుతుంది. మనిషి మానవత్వాన్ని, ప్రకృతి ప్రేమను, మరియు అనుబంధాలను తిరిగి గుర్తు చేసే ఈ దినోత్సవాన్ని, ప్రతి ఒక్కరిమీ సమయాన్ని, సహృదయతను, పరిసరాలను పంచుకునే రోజుగా మార్చుకుందాం.

– రామకిష్టయ్య సంగనభట్ల, సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్. 9440595494

# స్థానిక ఎన్నికలపై ఫీవర్..

**పలకరింపులతో హల్‌చల్**



**నిజామాబాద్, జూన్ 17 (నినాదం) :** బీసీ గణనకు సంబంధించి కమిషన్ల రిపోర్టులు ఆధారంగానే రిజర్వేషన్లు పెంచి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బహుశా జూలైలో స్థానిక ఎన్నికలు జరిగే ఛాన్స్ ఉందంటూ వార్తలు వస్తున్నాయి. 42శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఇవి ప్రకటించి చిత్తశుద్ధి చాటుకోవాలని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రిజర్వేషన్లు ప్రకటించకుండా స్థానిక ఎన్నికలకు వెళితే ఊరుకోమని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. ఇకపోతే ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఫుట్‌బాల్ ఆడుతామని కెటిఆర్ ప్రకటించారు. తుది ఓటర్ల జాబితాను అధికారులు ఇటీవల ప్రకటించారు. తాజాగా జిల్లాలో 14,35,214 మంది ఓటర్లుండగా పురుషులకన్నా 80,875 మంది మహిళా ఓటర్లు ఎక్కువ ఉన్నట్టు లెక్క తేలింది. మహిళల తర్వాత యువ ఓటర్లే కీలకం కానున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారు 26 వేల వరకు ఉన్నారు. మొత్తం ఓటర్లలో యువతీయువకులే దాదాపు సగం వరకు ఉన్నారు. కొత్త జాబితా ప్రకారం 18 నుంచి 39 ఏండ్ల మధ్య వయస్సున్న ఓటర్ల సంఖ్య 6, 96,014. దీంతో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలు, యువతే కీలకం కానున్నారు. దీంతో యువతలో కూడా సర్పంచ్ పదవులపై ఆశ కనిపిస్తోంది. పంచాయితీ లతో పాటు వాటి పరిధిలోని 5,022 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్స్‌లతో పాటు పేపర్ బ్యాలెట్ రెడీ చేశారు. జిల్లాలో 31 మండలాలున్నాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈ మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగను న్నాయి. ఈ ఎన్నికలన్నింటి లోనూ యువత, మహిళలే నిర్ణేతలు కానున్నారు. వారు ఎవరివైపు మొగ్గు చూపితే వాళ్లే అందలమెక్కే చాన్స్‌ఉందని అంటున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు కూడా మాజీలయ్యారు.మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ల టర్మ్ పూర్తికానుంది. దీంతో రూరల్, అర్బన్ లోకల్ బాడీలకు వరుసగా ఎన్నిక లు జరగనున్నాయి. కొత్తగా 15 గ్రామ పంచాయతీలు ఏర్పడడంతో జిల్లాలో పంచాయితీల సంఖ్య 545 పెరిగింది. ఈ క్రమంలో జిల్లాలో అప్పుడే స్థానిక హడావిడి మొదలయ్యింది. ముఖ్యంగా పంచాయితీ సర్పంచ్ పదవులకు పోటీ చేసే వారంతా ఇప్పటి నుంచే గ్రామాల్లో కరచాలనాలు మొదలు పెట్టారు. పలకరింపులు చేస్తున్నారు. బాగున్నావా అని ఆత్మీయంగా చూస్తున్నారు. పెళ్లిళ్లు, పేరంటాల సందర్భంగా గ్రామాల్లో ఇదే సందడి కనిపించింది. వాడు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నాడనే కామెంట్స్ కూడా బాగానే వినిపించాయి. ఇకపోతే జిల్లాలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. జిల్లా పరిధిలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ సెగ్మెంట్‌లోని కొన్ని మండలాలున్నాయి.

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

- సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్
- ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు
- మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి, జూన్ 17 (నినాదం న్యూస్):** గోదావరి వరదల వల్ల ఏపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఏపికి.. నీళ్ల ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం. ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయాలు కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. దేవాదుల ఎత్తి పోతల పథకంతో పాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, బీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్సార్ఎస్పీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

# ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టుల అణచివేత

- పాక్ దుర్నీతిని ప్రపంచదేశాలకు వివరించాం
- భారత్ చర్యలను సమర్థించిన పలు దేశాలు
- దౌత్యపరమైన విజయం సాధించామన్న ఎంపి మాధుర్



**అంబేద్కర్ కోనసీమ, జూన్ 17(నినాదం న్యూస్):** ఆపరేషన్ సిందూర్‌ని ప్రారంభించి టెర్రరిజం అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, యునైటెడ్ దేశాలను సందర్శించారు. ఈ బృందంలో ఎంపీ హరీష్ బాలయోగి కూడా ఉన్నారు. ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. ఐదు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపినట్లు వెల్లడించారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆ దేశాల ప్రతినిధులకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ ధన్యవాదాలు తెలిపారు. మే 24వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు విదేశాల్లో తాము పర్యటించామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ వెల్లడించారు. యునైటెడ్ నేషన్స్ పర్యటన అనంతరం ఇండియాకు చేరుకున్నామని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ఆయా దేశాలకు తాము వివరించామని అన్నారు. పాకిస్థాన్ మిలటరీ బేస్ క్యాంప్‌నకు ఇబ్బంది లేకుండా టెర్రరిస్టులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని భారత బలగాలు దాడులు చేశాయని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈ పర్యటన చేశామని చెప్పారు. న్యూయార్క్ 9/11 టెర్రరిస్ట్ దాడులను జ్ఞాపకం చేసుకుని, టెర్రరిజాన్ని అంతం చేయాలనే విషయాన్ని ఆయా దేశాల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశామని అన్నారు. తాము పర్యటించిన ప్రతి దేశంలో భారతదేశానికి మద్దతు లభించిందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ గుర్తుచేశారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాల ప్రతినిధులకు భారతదేశం అండగా ఉంటుందని చెప్పామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. యుద్ధం పరిష్కారం కాదు కానీ టెర్రరిజం అంతం చేసే ప్రణాళికలకు అందరూ సహకరిస్తున్నారని అన్నారు. భారత్ బిడ్డల ముందు పహల్గామ్‌లో భారత పర్యాటకులను పాకిస్తాన్ ఉగ్రవాదులు చంపడం నీచమైన చర్య అని.. దీనినే ప్రపంచ దేశాలకు తెలియజేశామని చెప్పారు. ఇండియాతో కలిసి నిలిచి ప్రపంచ దేశాలు మొగ్గు చూపాయని పేర్కొన్నారు. పాకిస్తాన్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. పాకిస్తాన్ చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలకు తెలియజేశామని... వాస్తవాలను అందరూ గ్రహించారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సామాన్యులకు, పౌరులకు ఎలాంటి హాని జరగలేదని గుర్తుచేశారు. పక్కా ప్రణాళికతో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశం తనకు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి కృతజ్ఞతలు తెలిపారు.

# సర్క్యులర్ ఎకానమీ పార్కుల ఏర్పాటు

- సమీక్షించిన సీఎం చంద్రబాబు



**అమరావతి, జూన్ 17(నినాదం న్యూస్):** సర్క్యులర్ ఎకానమి పార్కుల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం యోచన చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సర్క్యులర్ ఎకానమీపై రాష్ట్ర సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సర్క్యులర్ ఎకానమి పార్కులపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై సమీక్షలో చర్చించారు. అయితే 'మెటీరియల్ రీసైక్లింగ్‌కి అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సర్క్యులర్ ఎకానమి కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 11 రంగాలపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల నుంచి సర్క్యులర్ ఎకానమి సృష్టించేలా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. వీటికి అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది.

## నేడు పల్నాడు జిల్లాలో జగన్ పర్యటన

- పరిమిత సంఖ్యలో రావాలని పోలీసుల ఆంక్షలు



**గుంటూరు, జూన్ 17(నినాదం న్యూస్):** నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు.. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పర్యటిం చేందకు వెళ్లనున్నారు. ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల చేరుకుంటారు.. అక్కడ ఆత్మహత్య చేసుకున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.. అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.. అయితే, పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు.. పోలీసుల ఆంక్షలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. సత్తెనపల్లిలో జగన్ పర్యటించి తీరుతారని స్పష్టం చేశారు వైసీపీ నేతలు.. దీంతో, వైఎస్ జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. మరోవైపు, రేపు జగన్ పర్యటనకు భారీగా వైసీపీ కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు.. కాగా, వైఎస్ జగన్ పర్యటనపై వైసీపీ నేతలు జిల్లా పోలీసుల్ని అనుమతి కోరారు.. అయితే, భారీగా జనం వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు .. వైసీపీ నేతలు అడిగిన విధంగా అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే రావాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. దీంతో మాజీ సీఎం వైఎస్ జగన్.. పల్నాడు జిల్లా పర్యటనపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# కుప్పంలో ఓ మహిళ పట్ల అమానుషం

- బాకీ వసూలు కోసం చెట్టుకు కట్టేసి హింస
- ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం
- వెంటనే చర్యలకు ఎస్పీకి ఆదేశం

**అమరావతి, జూన్ 17(నినాదం న్యూస్):** అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. స్వయంగా సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోనే ఈ ఘటన జరిగింది. దీనిపై వచ్చిన కథనాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. మహిళను మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించారు. ఈ ఘటనపై మంగళవారం ఓ దినపత్రికలో రావడంతో ఈ విషయంపై జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ తెలియజేశారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా పోలీసులు చూడాలన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని, వారి వివరాలను జిల్లా అధికారులకు అందజేయాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే బాధితులకు ఎందుకు అప్పులు అయ్యాయి అనే విషయాన్ని సేకరించి సీఎం పేషీకి పంపించాలని ఆదేశాలిచ్చారు. ఈ విషయంపై చిత్తూరు జిల్లా కలెక్టర్‌తోనూ సీఎం మాట్లాడి.. ఘటన వివరాలు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా.. కుప్పం మండలం నారాయణపురానికి చెందిన మునికన్నప్ప దగ్గర అదే గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప మూడేళ్ల క్రితం రూ. 80 వేలు అప్పు తీసుకున్నాడు. అయితే అప్పు తీర్చలేక తిమ్మరాయప్ప తన భార్య, పిల్లలను గ్రామంలోనే వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో చేసేదేమీ లేక భార్య శిరీష కూలీ పనులు చేస్తూ పిల్లలను పోషించుకుంటూ అప్పులు తీరుస్తోంది. అయితే సకాలంలో అప్పు చెల్లించలేదని మహిళ పట్ల మునికన్నప్ప, అతని కుటుంబసభ్యులు దారుణంగా వ్యవహరించారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. విషయం తెలిసిన పోలీసులు మునికన్నప్ప, అతడి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేశారు. అప్పు తీర్చలేదని కుప్పంలో ఓ మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం అమానుషమని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. సభ్య సమాజం తల దించుకొనే దుశ్చర్య ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. కన్న కొడుకు ముందే తల్లికి జరిగిన ఘోర అవమానమన్నారు. సాటి మహిళగా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇలాంటి అమానవీయ ఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూడాలని.. ఆ మహిళకు జరిగిన అవమానానికి బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

# బెట్టింగ్ అప్పులతో చనిపోయిన వ్యక్తికి పరామర్శలా?

- కూటమి ప్రభుత్వానికి సంబంధం ఏమిటి
- జగన్ తీరుపై ధూళిపాళ్ల మండిపాటు



**అమరావతి, జూన్ 17(నినాదం న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పొన్నూరు ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వల్లే బెట్టింగ్‌లో పాల్గొని కోట్లాది రూపాయలు కోల్పోయిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుని చనిపోతే తమ ప్రభుత్వానికి సంబంధమేంటని ప్రశ్నించారు. మంగళవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన ఈ ఘటనకు ప్రభుత్వ వేధింపులు ఎలా కారణమవుతాయని నిలదీశారు. సత్తెనపల్లి పర్యటన దేనికోసమో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. నటనలో జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. జగన్ ప్రజల మీద ఇంకా దండయాత్ర చేస్తూనే ఉన్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. జగన్ తెరలేపిన రాజకీయ శవయాత్రకు తొలి ముద్దాయి ఆయనే అని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్, జగన్ అసత్యాలు ప్రేరేపించటం వల్లే నాగమల్లేశ్వరరావు కోట్లాది రూపాయలు బెట్టింగ్‌కు పాల్పడ్డారని చెప్పారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓట్లు వేయలేదనే అక్కసు, కోపం ప్రజలపై జగన్ వెళ్లగక్కుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఇకనైనా తన పద్ధతి మార్చుకోకుంటే తాము ఇంకా నష్టపోతామని వైసీపీ నేతలు గ్రహించాలని అన్నారు. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే కూటమి ప్రభుత్వం అసాంఘిక శక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని కోరారు. వైసీపీని ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా జగన్ తన అరాచకత్వం ఇంకా వీడటం లేదని మండిపడ్డారు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్. మహిళలు ఓట్లు వేయలేదని, ప్రజలు తనకు ప్రతిపక్ష హోదా కల్పించలేదనే అక్కసుతోనే జగన్ వ్యవహరిస్తున్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. నేరప్రవర్తన ఉన్నవారిని జగన్ ప్రోత్సహిస్తున్నారని ఫైర్ అయ్యారు. జగన్ తన హయాంలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని నడిపారని ఆరోపించారు. జగన్ తన తీరుని ప్రశ్నించినా, పోరాడినా, విభేదించినా అక్రమ కేసులు బనాయించటంతో పాటు ప్రాణాలు హరించేలా వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన జగన్ కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటం దేనికి నిదర్శనమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు.


**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**ఇ-వేలం సహిత అమ్మకం కొరకు పబ్లిక్ నోటీసు (అనుబంధం - IV-A) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు ప్రాంతీయ కార్యాలయం:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎదురుగా. ఎస్‌బిఐ బ్యాంక్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ.52,89,990 రాబట్టుకోనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ ఎల్ఏఎన్ | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | బకాయి మొత్తం | స్వాధీనత తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|---|
| 1. | 1. శ్రీ పాండి శ్రీనివాసులు, తండ్రి పాండి వీరస్వామి, ...రుణగ్రహీత 2. శ్రీమతి పాండి భువనేశ్వరి, నివాసం: నవలాకుల గార్డెన్స్, 4వ మైలు, నెల్లూరు, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్:524002. Loan Account No. AP/NLR/NLOR/A000000260 & CO/CPC/CPOF/A000003704 | 15-11-2024 & రూ. 46,84,582/- | రూ. 52,89,990/- | 19-04-2025 | రూ. 62,83,200 | 25-జూన్-2025 11.00 గం.లు-14.00 గం.లు<br>బయానా ఆఖరి తేది: 25-జూలై-2025న సా.5 గం.ల వరకు |
| | | | | 14-06-2025 నాటికి బకాయి మొత్తం రూ.52,89,990. | బయానా రూ. 6,28,320/- | ఇ-వేలం తేది /సమయం: 26-జూలై-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ-** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు నగరం, ఫతేఖాన్ పేట్, సి.ఎ.ఎస్. నెం: 500/3ఎ1, పెండెంవారి వీధి, మున్సిపల్ వార్డ్ నెం: 23, పాత డోర్ నెం: 531, కొత్త డోర్‌నెం: 240, అసెస్మెంట్ నెం: 1031030931 ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు మరియు సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పాలడుగు యశోదమ్మ ఇల్లు ప్రక్కనే వర్షపు నీటి మార్గం. పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: కనుప రెడ్డి వెంకయ్య ఇల్లు ప్రక్కనే వర్షపు నీటి మార్గం. దక్షిణం: కందులూరు కోటేశ్వరమ్మ ఇల్లు. సరిహద్దుల్లో 14 అంకనామాలు లేదా 112 చదరపు గజాల స్థలం 658.66 చదరపు అడుగులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్డ్ హౌస్, మొదటి అంతస్తులో 698.41 చదరపు అడుగులు, ఆర్‌సిసి రూఫ్డ్ హౌస్, ఈ ఇంటికి ఫిక్స్‌డ్ తలుపులు, డోర్‌ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు సైట్, కరెంట్ సర్వీస్ నెం: 077501, & 015497 మొదలైనవి, మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధ హక్కులతో. | | | | | |
| | **చెల్లింపు విధానం:-** అన్ని చెల్లింపులను విజయవాడ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC., సి) ఖాతా నెం:- HHFLTDAPNLRNLORA260, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |
| 2. | 1. శ్రీ రాచపూడి మహేష్, తండ్రి ఆర్.రఘు ...రుణగ్రహీత 2. శ్రీమతి రాచపూడి పెంచలమ్మ భర్త ఆర్.రఘు అందరి నివాసం: ఇం.నెం. 24-2-1577, క్రాంతి నగర్, దర్గామిట్ట, నెల్లూరు నెల్లూరు జిల్లా, పిన్ కోడ్ 524003. ...సహ రుణగ్రహీత LOAN NO : AP/NLR/NLOR/A000000195 | 03-10-2024, & రూ. 20,39,908/- | రూ. 21,96,355/- | 28-12-2024 | రూ. 29,26,000 | 25-జూన్-2025 11.00 గం.లు-14.00 గం.లు<br>బయానా ఆఖరి తేది: 25-జూలై-2025న సా.5 గం.ల వరకు |
| | | | | 19-05-2025 నాటికి బకాయి మొత్తం రూ.21,96,355. | బయానా రూ.2,92,600. | ఇ-వేలం తేది /సమయం: 26-జూలై-2025న 11.00 గం.లు-13.00 గం.లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ -** ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపాలిటీ, నెల్లూరు టౌన్, అంబేద్కర్ నగర్, నెల్లూరు బిట్-1, వార్డు నెం. 24/1లోని సర్వే నెం. 559/1లో 56 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 18, 17 మరియు 102లోని ఇంటి నెం. 24-1-1781 గల భవనము మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మిగిలిన 7 అంకనామాల స్థలం, షీట్లు షేక్ షాహుల్ హమీద్‌కు చెందిన ఇల్లు పశ్చిమం: పటాన్ బానుబి ప్యాసేజ్ సైట్, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: షేక్ గౌస్ బాషా ఇంటికి ఆనుకుని ఉన్న వర్షపు నీటి స్థలం. | | | | | |
| | **చెల్లింపు విధానం:-** అన్ని చెల్లింపులను విజయవాడ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC., సి) ఖాతా నెం:- HHFLTDAPNLRNLORA0195, డి) IFSC కోడ్:- HDFC0004989. | | | | | |

ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం కోసం పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజలకు తమ బిడ్‌లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వంత స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందించబడిన వేలం. ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తుంది. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ స్వంతం, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం- 68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదింపులు నం. 7291981124,25,26) మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్ 9948182222. ఇమెయిల్: andhra@c1india.com 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.comలో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. 8. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు 25-జూలై-2025న లేదా ఆలోగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి. 9. బిడ్ ఫారమ్‌ను (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్)తో పాటుగా బిడ్ ఫారమ్‌లో పొందాలనుకునే బిడ్డర్లు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి, నివాసం: డోర్ నెం. 15/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, కర్నూలు టౌన్ & జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 518003కి 25-జూలై-2025న సా.05:00 గం.ల వరకు సీల్డ్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా సమర్పించాలి. సీల్ కవర్‌పై పైన పేర్కొన్న విధంగా "Bid for participating in E-Auction Sale- in the Loan Account NoS. అని వ్రాయవలెను. 10. బయానాతో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను నిర్ధారించాలి (సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్‌లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, నివాసం: డోర్ నెం. 15/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, కర్నూలు టౌన్ & జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 518003 వారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడినందుకు సర్వీస్ ప్రొవైడర్. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున అతనికి పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున DD/Pay order/NEFT/RTGS/Chq ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను. 15. విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ జప్తు చేయబడుతుంది మరియు తిరిగి అమ్మకానికి పెట్టబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌కి చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించి భావించిన ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది. 18. మునిసిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు. 23. బిడ్‌లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించండి: శ్రీ సి.నాగ నర్సింహులు, మొబైల్ నం. 9885649400. పైన తెలిపిన తేదీ/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

తేదీ : 18.06.2025, ప్రదేశం: కర్నూల్ — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.



# కన్నప్పలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు

- హైకోర్టులో రిట్ పిటిషన్‌పై విచారణ

**అమరావతి, జూన్ 17(నినాదం న్యూస్):** మంచు మోహన్ బాబు, మంచు విష్ణు నిర్మించి నటిస్తున్న కన్నప్ప సినిమాపై సనాతన ధర్మాన్ని, హిందూ దేవి దేవతలను, బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు మనోభావాలు దెబ్బతినే విధంగా చరిత్ర, పురాణాలు, వక్రీకరించి కన్నప్ప సినిమా నిర్మించారని బ్రాహ్మణ చైతన్య రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఏపీ హైకోర్టులో రిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే వేసవి సెలవుల తరువాత హైకోర్టు మంగళవారం కన్నప్ప సినిమా కేసు ఏపీ హైకోర్టులో బెంచ్ మీదకి వచ్చింది. ఈ క్రమంలో సెంట్రల్ ఫిలిం బోర్డ్ ఆఫ్ సర్టిఫికేషన్ ముంబై తరపున అడ్వకేట్ హాజరు కావడం జరిగింది. వారి తరపున ఉన్న అడ్వకేట్ కన్నప్ప సినిమా సెన్సార్ కాకుండా గుంటూరులో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఎన్ని అవరోధాలు అయినా సరే ఈనెల 27న సినిమా రిలీజ్ చేస్తామని తెలియజేసిన అంశంపై పత్రికల్లో వచ్చిన వార్తలను న్యాయస్థానం ముందు ఉంచారు. వెంటనే ఫిలిం సెన్సార్ బోర్డు పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమా సెన్సార్ స్క్రూట్ని కూడా కాకుండా, సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వకుండా, హైకోర్టులో కౌంటర్ వేయకుండా సినిమా తేదీ ఎలా ప్రకటిస్తారని ప్రతివాది సెన్సార్ బోర్డ్ అడ్వకేట్ ను ప్రశ్నించారు. త్వరలో కౌంటర్ వేస్తామని సెన్సార్ బోర్డు పేర్కొంది. మిగిలిన ప్రతివాదులకు నోటీసులు అందినా ఎందుకు హాజరు కాలేదని, కౌంటర్ ఎందుకు వేయలేదని, కోర్టు, సెన్సార్ వారి అనుమతి లేకుండా సినిమా రిలీజ్ చేస్తే కోర్టు వారు చట్ట ప్రకారం ఏం చేయాలో అదే చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈనెల 27వ తేదీకి కన్నప్ప కేసును వాయిదా వేశారు. అదే రోజున ప్రపంచవ్యాప్తంగా కన్నప్ప సినిమా రిలీజ్ కానున్నట్టు ప్రకటించడం గమనార్హం.

## ఇరాన్‌తో సంబంధాలు.. ఇజ్రాయిల్‌కు మద్దతా..

- కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు



**విజయవాడ, జూన్ 17(నినాదం న్యూస్):** ఇరాన్‌తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయి.. కానీ, ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోందని, ఇదీ దారుణం అని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన వివిధ అంశాలపై స్పందించారు.. పెహల్గామ్ లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలకు వివరించడానికి వారం రోజులు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల స్థావరాలపై దాడిచేసి ధ్వసం చేసింది.. మరి, పాకిస్థాన్, ఇండియా మధ్య యుద్ధం ఆపింది నేనే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నాడు.. దీంతో, కేంద్రం ఏదో దాస్తుంది అనే అనుమానం కలుగుతుందన్నారు.. ఇజ్రాయిల్, ఇరాక్ మధ్య యుద్ధాన్ని కూడా ఆపుతామంటూ ట్రంప్ ప్రకటించారని గుర్తుచేశారు.. ఇక, గతంతో ఇందిరా గాంధీ ఎమ్జర్గ÷న్సీని గుర్తు చేసుకోవాలి.. నాటి పరిస్థితికంటే మరింత దారుణమైన పరిస్థితులు ఇప్పుడు వచ్చాయని విమర్శించారు బీవీ రాఘవులు.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్న ఆయన.. ఇరాన్.. ఇజ్రాయిల్‌పై దాడి చేసింది.. ఈ యుద్ధం తీవ్రమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దెబ్బతగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. యుద్ధం నుండి వెనక్కి తగ్గాలని ఇజ్రాయిల్ పై ఒత్తిడి తీసుకుని రావాలని సూచించారు. ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోంది.. ఇదీ దారుణం అన్నారు.. ఇరాన్ తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తుచేశారు.. ఇజ్రాయిల్ దాడిని భారత్ ఖండించాలి.. ఇప్పటికే 10శాతం క్రూడాయిల్ ధరలు పెరిగాయి.. భారత్ ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అయితే, అమెరికా చెప్పిన విధంగా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.. పార్లమెంట్ సమావేశాలు వేసి ఈ అంశాలపై చర్చించాలి.. పార్లమెంట్ ముందు ప్రకటన చేయడం అంటే అది ప్రభుత్వ ప్రకటనగా భావిస్తాం.. పార్లమెంట్ మీద ఇంకా నమ్మకం పోలేదన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మర్రి జన్మదిన వేడుకలు

## కెసిఆర్ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే





**అల్వాల్, జూన్ 17 (నినాదం న్యూస్):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని ఎర్రవల్లి లోని కెసిఆర్ గారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కెసిఆర్ గారు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉన్నత స్థానాలు అవరోహించాలని ఆశీర్వదించారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య జేమ్స్, వెంకన్న, మురుగేష్, మాజీ కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్,పాండు యాదవ్,లడ్డు నరేందర్ రెడ్డి, వంగ రాజేశ్వర్ రెడ్డి,జోర్ రమేష్, ఉస్మాన్, ఉపేందర్, హేమంత్ పటేల్, వంశీ, రాజశేఖర్, అరుణ్ రావు, జెకె సాయి గౌడ్, నర్సింగ్ రావు, నిఖిల్ రెడ్డి మర్రి శ్రీను బాచి బాబు, వెంకటేష్, కృష్ణ,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 30 వరకు రేషన్‌షాపుల్లో రేషన్ బియ్యం పంపిణీ

- 3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్
- షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ చందన్ కుమార్





**ఖమ్మం, జూన్17(నినాదం న్యూస్):** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసీల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందించిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డీ ఒ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

## రేణుకా చౌదరిని సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి రంగారావు



**వైరా, జూన్17 (నినాదం న్యూస్):** కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని వారి నివాసం నందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు నాయకత్వంలో వైరా నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా వైరా నుండి కట్ల రంగారావు కి అవకాశం శ్రీమతి రేణుకా చౌదరి కల్పించినందుకు కృతజ్ఞతతో పార్టీ శ్రేణులు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వైరా కాంగ్రెస్ పార్టీ శ్రేణులని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కట్ల రంగారావు గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అటువంటి వ్యక్తికి నా ద్వారా పార్టీలో అవకాశం కల్పించడం మంచి శుభ సూచకమని పార్టీలో కష్టపడ్డ వారికి ఎవరికైనా గుర్తింపు లభిస్తుందని వారు పేర్కొన్నారు. రేణుక చౌదరిని సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, కట్ల సంతోష్, సయ్యద్ అన్వర్ పాషా, గుత్తికొండ వీరబాబు రేచర్ల పుల్లయ్య , పాణెం భాస్కర్, గుడిమల్ల రత్తయ్య, యామాల భాస్కర్, షేక్ రసూల్, నల్లమల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎఫ్ వర్తింపచేయాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతి

## తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 17 (నినాదం న్యూస్) :** తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్‌కి మార్పు కోరుతూ నియామితులైన విద్యుత్ ఉద్యోగులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. 1999 నుంచి 2004 మధ్య కాలంలో నియామితులైన ఉద్యోగులకు జిపిఎఫ్ వర్తింపజేయాలన్న డిమాండ్‌ను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జేఏసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల వినతిని ఆలకించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర పంటలకు నీటిని అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యోగులు ఇచ్చిన వినతిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రాన్స్ కో సీఎండీకి పంపిస్తానన్నారు. ప్రభుత్వం పరిధిలో 2004 వరకు జిపిఎఫ్ వర్తించుతున్న విధంగానే విద్యుత్ ఉద్యోగులకూ వర్తించాలన్న మీ అభ్యర్థనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్ర శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీద నమ్మకం ఉందని, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కోటి రూపాయల బీమా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్‌కు మార్పు కూడా రాష్ట్రంలోని సుమారు 5 వేల మంది ఉద్యోగులకు వర్తించేటట్లు చూడాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బాలేష్ కుమార్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్, శ్రీరామమూర్తి, మల్లేశ్, భాషెట్టి సురేష్ కుమార్, గంగారాం, నాయక్, రాజేందర్, చంద్రశేఖర్, శంకర్ నాయక్, సతీష్ హరికృష్ణ, బి. శ్రీనివాసు, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సఖీ సెంటర్‌ను సందర్శించిన

# పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 17 (నినాదం న్యూస్):** నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సఖీ సెంటర్‌ను పోలీసు కమిషనర్ సాయిచైతన్య మంగళవారం సందర్శించారు. సఖీ షెల్టర్ లో ఉన్న భాధిత మహిళాలతో, గృహహింస, చీటింగ్ కేసు బాధితులతో మాట్లాడారు. 181 కాల్స్ డాష్ బోర్డు, మిషన్ శక్తి డాష్ బోర్డు ని సీపీ పరిశీలించారు. సఖి సెంటర్ లో కేసుల ఫాలో ఆప్ విధానం, సఖీ కేంద్రం మెయింటెనెన్స్ బాగుందని అన్నారు. భాధిత మహిళలకు అన్ని రకాల సేవలను సకాలంలో అందిస్తున్నారని సిబ్బందిని ప్రశంసించారు. అలాగే సఖి సెంటర్, భరోసా, ఐసీపీఎస్ అన్ని ఒకే దగ్గర ఉంటే బాగుంటాయని సీపీ సూచించారు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బీ, సూదం లక్ష్మి, సిద్దయ్య, స్నేహ సొసైటీ, సఖి కేంద్రం సెక్రటరీ ఎస్.సిద్దయ్య, సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, డీసీపీవో చైతన్య, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సై సోమేశ్వరును సన్మానించిన ఆర్.సి.యం విచారణ గురువులు



**ఆళ్లపల్లి జూన్ 17 నినాదం న్యూస్):** జూన్ 29న స్థానిక రోమన్ కతోలిక మిషన్ పునీతులు పౌలు, పేతురు చర్చి పండుగకు రావాలని, ప్రత్యేక ఆహ్వానంతో ఎస్ఐ సోమేశ్వర్ ను మర్యాదపూర్వకంగా మంగళవారం పోలీస్ స్టేషన్లో కలిసి ఆహ్వానం పలికి, పట్టుశాలువాతో సన్మానంచేయడం జరిగిందని స్థానిక ఆర్సియం విచారణ తిరు హృదయ సభ గురువు రెవరెండ్ ఫాదర్ జేసు ప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్, ప్రముఖ సీనియర్ పాత్రికేయులు పరమ ప్రభాకర్ తెలిపారు. పునీతుల పండుగ పవిత్రమైన సాంఘ్యాలతో నిర్వహిస్తున్నామని, ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఖమ్మం ఆర్సియం పీఠాధిపతులు మోస్ట్ రైట్స్ రెవరెండ్ బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తండ్రి హాజరుకానున్నారని, ఈ వేడుకకు పలువురు గురువులు సైతం హాజరుకానున్న నేపథ్యంలో స్థానికంగా ఎస్ఐ సోమేశ్వర్ ను తప్పకుండా రావాలని ప్రత్యేకంగా ఆహ్వానం పలకడం జరిగిందని ఫాదర్ జేసు ప్రసాద్ తెలిపారు.

# ప్రారంభమైన 'చిన్నారుల్లో డయోరియా నివారణ'

**- జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్.**



**ఖమ్మం,జూన్ 17(నినాదం న్యూస్):** చిన్నారుల ఉన్న డయోరియా నివారణకు ఈనెల 16 నుండి ప్రారంభించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ తెలిపారు. మంగళవారం ఖమ్మం నగర పరిధిలోని ఉండ యూపీహెచ్చ్‌సి సెంటర్లోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.యూపీఎచ్సికి వచ్చిన పేషంట్లతో మాట్లాడి అందుబాటులో ఉన్న వైద్యసేవలను సమీక్షించారు. ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ సిబ్బంది డ్యూటీ చార్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సేవలను పరిశీలించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలిస్తూ, రికార్డుల పరిశీలన చేశారు.చిన్నారుల్లో డయేరియా నివారణకు జూన్ 16 నుండి ప్రారంభమైన స్టాప్ డయేరియా కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జూన్ నుండి నవంబర్ వరకు మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికెన్ గునియా వంటి దోమలవ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రై డే కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం,శుక్రవారం నిర్వహించాలని, ఫాగింగ్, లార్వానివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచించారు.జ్వరం, వాంతులు, విరేచనాల వంటి సమస్యలు వస్తే తక్షణమే వైద్య సేవలు పొందాలని సూచించారు. ఆశలు, ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, డాక్టర్లను పారా మెడికల్ సిబ్బంది విధులు పర్యవేక్షించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.ఈ పర్యటనలో యుపిహెచ్‌సి వైద్య అధికారి డా. కృష్ణ చైతన్య, ఇతర యుపిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి ఔదార్యంతో

# ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు



**ఖమ్మం,జూన్ 17(నినాదం న్యూస్):** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఔదార్యం చూపి ఆటో డ్రైవర్ల కోసం ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయ కులు కొప్పుల చంద్రశేఖర్ వివిధ అడ్డాల నుంచి తరలివచ్చిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా.. మద్దినేని స్వర్ణకుమారి మాట్లాడుతూ.. ప్రయాణికు లను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్లకు.. యూనిఫామ్ చొక్కాలను ఎంపీ సమకూర్చడం..ఎంతో సంతోషక రమని అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికులందరికీ ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్. విప్లవ్ కుమార్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికిపల్లి శ్రీను, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, సంఘం బాధ్యులు సిద్దల నగేష్, తోట సైదులు, కె. మధు, ఏ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన ఎంఈవో సాయిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 17 (నినాదం న్యూస్) :** బడి బాటలో భాగంగా ఈనెల 17న మంగళవారం ప్రభుత్వం అందించిన ఒక జత ఏకరూప దుస్తులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోటగల్లి విద్యార్థులకు నిజామాబాద్ సౌత్ మండల విద్యాశాఖ అధికారి సాయి రెడ్డి అందజేశారు. 196 మంది విద్యార్థిని విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కృష్ణారావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మల్లేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్నలక్ష్మి, సవిత, మమత, సౌందర్య, ముకుంద్, సంతోష్, నందిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలయ్య నగర్ అంగన్వాడి కేంద్రంలో

# సామూహిక అక్షరాభ్యాసం

**చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన బస్తీ అధ్యక్షులు ఈ నగేష్**



**కుత్బుల్లాపూర్, జూన్ 17 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బస్తీ అధ్యక్షులు ఈ నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి వచ్చే వయసున్న పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని ప్రచారం నిర్వహించారు. బస్తీలోని అంగన్వాడి కేంద్రం ను స్థానిక తల్లులు తమ చిన్నారులను పంపించి ఆదరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయలక్ష్మి, ఆయమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారులతో అక్షరభ్యాసం

## పి ఎ సి ఎస్ చైర్మెన్ దేవర వెంకట్ రెడ్డి



**చేవెళ్ల జూన్ 17(నినాదం న్యూస్):** చేవెళ్లలోని అంగన్వాడి కేంద్రంలోని నిర్వహించిన అక్షరాబ్యాస కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పాల్గొని చిన్నారులతో అక్షరాబ్యాసం చేయించి అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఉమారాణి, మాజీ వార్డు సభ్యులు హరికృష్ణ, అంగన్వాడి టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న కారు ఒకరు మృతి

**మరొకరి పరిస్థితి విషమం**





**కొడంగల్,జూన్17(నినాదం న్యూస్ :** కొడంగల్ పట్టణ కేంద్రంలో 163 జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్సై జివి సత్యనారాయణ తెలిపారు. ముందుగా వెళ్తున్న లారీని వెనక నుండి వస్తున్న కారు అతివేగంతో ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించినట్లుగా ఎస్సై తెలిపారు., కారులో రవి, శివకుమార్, మరో గుర్తు తెలియని వ్యక్తి ముగ్గురు ప్రయాణిస్తుండగా కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఆసుపత్రి సమీపంలో జరిగిన ఈఘటనలో అక్కడికక్కడే శివకుమార్ అనే వ్యక్తి మృతి చెందగా, గుర్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయనీ, కారు డ్రైవర్ రవి స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు ఎస్సై వివరించారు, కొడంగల్ మండలం రావులపల్లి గ్రామానికి చెందిన రవి హైదరాబాద్ నుండి పరిగి మీదుగా కొడంగల్ వస్తుండగా రాత్రి 11:30 సమయంలో బస్సులు లేకపోవడంతో రవిని శివకుమార్ లిఫ్ట్ అడగగా కొడంగల్ వరకే వెళుతున్నట్లు చెప్పడంతో పక్కనే ఉన్న మరో గుర్తు తెలియని వ్యక్తి కొడంగల్ వరకు తానూ వస్తానని కారులో ఎక్కి ప్రయాణిస్తుండగా ఈఘటన జరిగింది. గుర్తుతెలియని వ్యక్తికితీవ్రగాయాలు కావడంతో మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు, అక్కడ చికిత్స పొందుతున్న వ్యక్తి దగ్గర ఎలాంటి గుర్తింపుకార్డు, సెల్‌ఫోన్ లాంటిది ఏమీలేవని,ఈవ్యక్తి వివరాలు కావాలంటే కొడంగల్‌లోని పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్ఐ జివి. సత్యనారాయణ తెలిపారు. శివకుమార్ మామ యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.మృతుడు శివకుమార్ కోస్గి వాసిగా గుర్తించారు.

# జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆంజనేయులుకు సన్మానం



**వనపర్తి ప్రతినిధి, జూన్ 17 (నినాదం న్యూస్)** వనపర్తి జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా నూత నంగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు సాగర్‌ను బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఆంజనేయులు సాగర్ గత 13 ఏళ్లుగా బీసీ హాస్టల్ వార్డెన్ గా పనిచేస్తున్నారని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకునే వ్యక్తిత్వం గలవారని, ఎంతో మంది పేద విద్యార్థులను చేరదీసి ఉన్నతంగా తీర్చిదిద్దాడన్నారు.ఎంతో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఆయన ప్రమోషన్ పొంది సహాయ బీసీ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఇకపై జిల్లాలోని హాస్టల్ విద్యార్థులకు వసతి, భోజనం తదితర విషయాల్లో ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటాడన్న నమ్మకం తమకుందన్నారు. ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న పథకాల విషయంలో అవగాహన కల్పించి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు దివాకర్ గౌడ్, అరవింద్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకందారుల సమావేశాన్ని జయప్రదం చేయండి

## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు



**ఖమ్మం,జూన్ 17(నినాదం న్యూస్):** ఈనెల 22 ఆదివారం నాడుఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సమావేశం ఖమ్మం బైపాస్ రోడ్ రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో కురుమ యాదవుల సమస్యలపై భవిష్యత్తు ప్రణాళికను అనుసరించి సన్నాహక సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి జిల్లాలోని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, యాదవ కురుమ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ప్రముఖ సామాజికవేత్త లిక్కి కృష్ణారావు, గొర్రెల పెంపకం దారుల జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా మహిళా నాయకురాలు కనక బండి విజయలక్ష్మి ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈనెల 22న ఖమ్మం బైపాస్ రోడ్ లోని రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశము యొక్క కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.మేకల మల్లిబాబు యాదవ్‌తోపాటు వక్తలు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కురుమ యాదవులు కీలకపాత్ర వహించారని, అయినా రాజకీ యంగా ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదని తెలంగాణలో బీసీలలో అధిక శాతం ఉన్న యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించ కుండా కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, కురుమ యాదవులకు ప్రాధాన్యత కల్పించేవారని, అంతేకాకుండా కురుమ యాదవుల కులవృత్తి అయి న గొర్రెల పెంపకం పాడివృత్తిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, NCDC, SRDP స్కీములను పునరుద్ధరించి రుణం పెంచాలని, తదితర డిమాండ్లతో భవిష్యత్తులో ప్రభుత్వాలను అడిగే క్రమంలో భవిష్యత్ ప్రణాళికను అనుసరించి జరిగే సమావేశం లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు మల్లె బోయిన శ్రీనివాస్, గూదే భద్రయ్య, జొన్న బోయిన పాపయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, సంఘాల అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య, మల్లె బోయిన ఉపేందర్ బట్ట కోటేశ్వరరావు, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్ తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు వాకదాని కోటేశ్వరరావు కాలువ నరసింహారావు, పెద్ది బోయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలి: 5వ టౌన్ ఎస్సై గంగాధర్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 17 (నినాదం న్యూస్) :** నగరంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణుక నగర్ రోడ్ నెంబర్.1 రేణుక ఎల్లమ్మ టెంపుల్ ప్రాంతంలో మంగళవారం ఎస్సై గంగాధర్ సిబ్బందితో కలిసి కాలనీలను పరిశీలించారు. అనం తరం దొంగతనాలపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నేరాలు దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు ఎవరైనా కనపడితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాల న్నారు. పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు 24 గంటలు మీసేవలో అందుబాటులో ఉంటారని నేరాలు అదుపు చేయడంలో శాంతిభద్ర తలు కాపాడడంలో ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. కాలనీలో సీసీటీవీలు ఏర్పాటు చేసి నిఘా పటిష్టం చేసుకోవా లని కోరారు. కాలనీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిన ఏదైనా సమస్య వచ్చిన కాలనీకి ఇంచార్జిగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రవి సెల్‌నెంబర్ 9912983825కుగాని ఐదవ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేయాలని సూచించారు.
తమ కాలనీకి వచ్చి వివిధ అంశాలపై అవగాహన కల్పించిన ఎస్సై గంగాధర్ కు కాలనీ తరపున రామచంద్ర గైక్వాడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈఅవగాహన కార్యక్రమంలో ఐదవ టౌన్‌ఎస్ఐ గంగాధర్‌తోపాటు ఎస్సై2 లక్ష్మయ్య. ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కాలనీ ఇంచార్జ్ పోలీస్ కానిస్టేబుల్ రవితోపాటు టౌన్ పోలీస్ సిబ్బంది, కాలనీ బాధ్యులు రామచందర్ గైక్వాడ్, గురువయ్య, డికొండ సత్యనారాయణ, వికాస్ గైక్వాడ్, గౌతమ్, నితిన్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డుల ప్రదానం




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 17 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాలలకు జరిగిన అన్యాయాలపై మాల జాతి అభివృద్ధి కోసం చర్చించడానికి రాష్ట్ర నాయకుల సమావేశం సూర్య లోక్ కాంప్లెక్స్ అబిడ్స్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రామచందర్, సక్కి గంగాధర్, మందాల భాస్కర్, బీర రాజేశ్వర్, రావుల అంజన్న రావులు (ఓయూ) హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సమావేశంలో నిజామాబాద్ కు చెందిన గోపు మోహన్, డిచ్ పల్లి మండలంలోలకు చెందిన ధోడ చంద్రకాంత్, నిజామాబాద్ కు చెందిన మర్రి కిరణ్ కుమార్, నవీపేట్ మండలం నందిగామకు చెందిన పెద్దోళ్ల పోశెట్టి (బుజ్జి) లకు దళిత రత్న అవార్డులు ప్రదానం చేశారు.

## హెూమంతాలపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం



**చింతపల్లి, జూన్ 17( నినాదం న్యూస్):** మండలంలోని హెూమంతాలపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ సక్కుభాయి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సక్కు భాయి చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం ఎగ్ బిర్యానీ ని చిన్నాలకు అందజేశారు. అంతకు ముందు గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల తల్లులతో ఆమె మాట్లాడుతూ తమ చిన్నారులను విధిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, అంజమ్మ, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఎం. జయమ్మ, పద్మావతి, వనం పద్మావతి, ఆశ పార్వతి,ఆయాలు తిరుపతమ్మ, పుల్లమ్మ , తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**వెంకటాపురం (నూగూరు), జూన్ 17,నినాదం న్యూస్:** వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. వాజేడు, వెంకటాపురం మండలంలలో ఏ ఒక్కరికీ ఇల్లు రాలేదని అన్నారు. పేదవాడి కల సాకారం చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. మండలంలలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామం లో ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. మొదటి దఫాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి ఒక్క పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే



ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయిలో ఉందని, ఇందుకు ప్రభుత్వం, అధికారుల కృషి ఎంతగానో ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి



గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ల చొరవతో ఈ నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బేస్మెంట్ లెవల్ కు చేరిన ఇండ్లకు సంబంధించి సొమ్ము ఖాతాలో జమ చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే ముందు పంచాయతీ కార్యదర్శి దృష్టిలో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ, మండల ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# రక్తహీనతతో మహిళలకు రకరకాల జబ్బులు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, జూన్ 17(నినాదం న్యూస్):** రక్తహీనతతో మహిళలు వివిధ రకాల జబ్బులకు గురయ్యే ప్రమాదం ఉందని, అందువల్ల తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం నల్గొండ జిల్లాలోనిదేవరకొండ ,నేరేడుగొమ్ము, చందంపేట ,తదితర గిరిజన ప్రాంతాలలో అవగాహన లోపం, మేనరిక వివాహాలు, మూఢనమ్మకాల వల్ల అసాధారణ పిల్లలు జన్మిస్తున్నారని,అలాగే జన్యు లోపం, సరైన చికిత్స తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల పిల్లల్లో అసాధారణ లోపాలు, సరైన ఎదుగుదల లేకపోవడం, వంటి అనారోగ్య సమస్యలు తాము గుర్తించడం జరిగిందని అన్నారు. అందువల్ల పెళ్లైన మహిళలు గర్భం దాల్చే ముందే తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని ,అలాగే యుక్తవయస్సు బాలికల తో సహా రక్తహీనతను నిరోధించేందుకు ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడాలని కోరారు. ముందుగా చెంచు కాలనీలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు, సౌకర్యాలు, యూనిఫామ్,బుక్కుల పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఏం కావాలో మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి రాత సామర్థ్యాలను తెలుసుకొన్నారు. సరైన విధంగా రాసిన వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ,ప్రత్యేకించి మారుమూల గిరిజన



ప్రాంతాలలో పాఠశాలలు నిరంతరం నడవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మూయకూడదని, అవసరమైతే ఉపనియామకం పై ఉపాధ్యాయులను నియమిస్తామని చెప్పారు. కాగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల పెచ్చులూడిపోయే దశలో ఉందని, వంటగది లేదని, మరో టీచర్ కావాలని గ్రామస్తులు కోరగా, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని, కనీసం 40 మంది ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,డిటీడీవో చత్రు నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, తహసిల్దార్ ఉమాదేవి ,ఎంపీడీవో నీలిమ, ఎంఈఓ రఘు ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కోదాడ,జూన్ 17 (నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని శకుంతల థియేటర్ సెంటర్ లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు అభివృద్దే ఆశయంగా,నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తం పద్మావతి అన్నారు. వేల కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ కు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుఘ్న, ఖాజా గౌడ్, కర్రీ సుబ్బారావు, సుధాకర్, సయ్యద్ బాబా, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



- కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్

**కోదాడ(అనంతగిరి),జూన్17 (నినాదం న్యూస్):** కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను ఖానాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ మాజీ ఎంపీటీసీ గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి, రామాలయం గుడి ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి నోట్ బుక్స్ చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో కూడా మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...కోదాడ నియోజకవర్గం అని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.... గడిచిన కొన్ని నెలలలోనే అనంతగిరి మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ఎమ్మెల్యే సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గాదె వెంకన్న... గ్రామంలోని యూత్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్ వసతులను మెరుగుపరచాలి..!

- 25 నుండి కేవీపీఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు
- జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి

**డోర్నకల్/మరిపెడ, జూన్ 17(నినాదం న్యూస్):** సంక్షేమ హాస్టల్లో ఉన్న వసతులను మెరుగుపరచాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని గతంలో పలు దఫాలుగా హాస్టల్ సర్వే చేసి కెవిపిఎస్ నిర్వహించిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం 40% మిస్ చార్జీలు పెంచిందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ మంగళవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన కోసం కెవిపిఎస్ 102 సామాజిక సంఘాలను ఐక్యం చేసి సబ్ ప్లాన్ చట్టం సాధించటం జరిగిందన్నారు. సుమారు 128 రకాల కుల వివక్ష రూపాలను గుర్తించి వాటిని రూపుమాపటానికి ప్రత్యేక కమిషన్ కోసం పోరాడిందన్నారు. దాని ఫలితంగానే పున్నయ్య కమిషన్ సాధించుకోవడం జరిగిందని రామ్మూర్తి గుర్తు చేశారు.దళిత గిరిజనుల బలహీనవర్గాల మైనార్టీలకు గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని



మార్చాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన కుట్ర చేస్తుందని రామ్మూర్తి వెల్లడించారు. జూన్ 25 26 తేదీలలో మహబూబాద్ జిల్లా కేంద్రంలో పెరమండ్ల జగన్నాథం భవనంలో సామాజిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య తెలిపారు. రాబోయే కాలంలో సామాజిక శక్తులను మరింతగా చైతన్యం పరచడం కోసం ఏర్పాటు చేస్తున్న సామాజిక శిక్షణ తరగతులకు సామాజిక ఉద్యమకారులు, అంబేద్కర్ లిస్టులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయకులు చింత ఎల్లయ్య, దొనకా దర్గయ్య, పేటిక వెంకట్రా రాములు,మందుల మహేందర్,శేషం ప్రశాంత్,మచ్చ వెంకన్న,సదువాల అనిల్ మట్టి శేఖర్, కుర్ర రవి,బాణాల ఎల్లయ్య , వడ్లకొండ గంగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

- తహసీల్దార్ దండు శ్రీనివాస్

**మహాముత్తారం, జూన్ 17, (నినాదం న్యూస్):** భూభారతితో భూ సమస్యలు పరిష్కారమ వుతాయని మహాముత్తారం తహసిల్దార్ దండు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా



మహాముత్తారం యత్నారం, నిమ్మగూడెం గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను భూభారతితో పరిష్కరించుకోవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. వేరువేరుగా జరిగిన ఈ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ సందీప్, ఆర్ ఐ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది రైతులు, పాల్గొన్నారు.

## మూసివేసిన పాఠశాలలను పునరుద్ధరించాలి



**చింతపల్లి, జూన్ 17( నినాదం న్యూస్):** మండలంలోని కొన్ని గ్రామాల్లో మూసివేసిన పాఠశాలలను పునరుద్ధరించాలని కోరుతూ మండల విద్యాశాఖాధికారి నీరుడు అంజయ్యకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు సొనగంటి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్ లు మంగళవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని ఎర్రమట్టి తండా,పాలెం తండా, రాయినిగూడెం,బద్దం వారి గూడెం, అనాజిపురం, దేవుల తండాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలతో పాటు నసర్లపల్లి తండా లోని ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ మీడియం యుపిఎస్ లను తిరిగి తెరిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు జగ్రామ్ నాయక్, వెంకటయ్య,మల్లేశం, కృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు, మేస్త్రీలకు అవగాహన

**నర్సంపేట, జూన్ 17(నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు , కమిటీ సభ్యులకు, మేస్త్రిలకు మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటికి 3176 ఇండ్లకు మంజూరు పత్రాలు ఇచ్చామని తెలిపారు. మరో 3,000 ఇండ్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇండ్ల నిర్మాణానికి మొరం(మట్టి) సమస్య లేకుండా లబ్దిదారులు తహసీల్దార్లకు దరఖాస్తు పెట్టి అనుమతి తీసుకొని మొరం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.మేస్త్రిలకు అధిక మొత్తంలో ఉపాధి దొరుకుతుందని, వారు కూడా లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేయకుండా, లబ్దిదారులకు, ప్రభుత్వానికి సహ కరించాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వెంట వెంటనే విడతల వారీగా బిల్లులు మంజూరు అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బొబ్బాలా రమణారెడ్డి, ఏసీపీ పున్నం రవిచందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలవరం అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**కోదాడ(అనంతగిరి),జూన్ 17 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం పాలవరం అంగన్వాడీ కేంద్రం-1 ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా నమోదు చేసుకున్న మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అంగన్వాడీ టీచరు కె.సైదమ్మ సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం. సీతామహాలక్ష్మి, ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఆలయంలో పూజలు

**కోదాడ(అనంతగిరి), జూన్ 17(నినాదం న్యూస్):** కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదినం పురస్కరించుకొని అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు గ్రామంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులను చేపట్టాలని స్వామివారిని కోరుకున్నట్లుగా ఆయన తెలిపారు. అవినీతి మరకలేని మహా నాయకురాలు పద్మావతి రెడ్డి అని ఆమె సారథ్యంలో పార్టీ కోసం పని చేయటం ఆనందంగా ఉందన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలో మంత్రి పొన్నం పర్యటన

**నర్సంపేట, జూన్ 17(నినాదం):** నర్సంపేట నియోజకవర్గంలో తెలంగాణా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంగళవారం పర్యటించడం జరిగింది. మొదట చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో సామాజిక కార్యకర్త ప్రొపెసర్ కంచె ఐలయ్య సోదరుడు సెన్స్ మనిషి కంచె కట్టయ్య యాది సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీశే. కట్టయ్య కుటుంబ సభ్యులను మంత్రి ప్రభాకర్ గౌడ్ పరామర్శించడం జరిగింది. అదే గ్రామంలో గౌడ సంఘం భవనంలో గీత కార్మికులు మంత్రి పొన్నం ను షాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు రామగోని సుధాకర్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, పంజాల రాజు గౌడ్, సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..**


నర్సంపేట నియోజకవర్గంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన బీసీ, రవాణా శాఖామాత్యులు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే మాదవరెడ్డి తో నియోజకవర్గం లోని అభివృద్ధి, ఇందిరమ్మ



ఇండ్ల పథకం నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక, రైతు భరోసా వంటి పథకాల అమలుపై చర్చించడం జరిగింది.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు శాలువా, పుష్ప గుచ్చంతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లోటీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,పాలాయి రవి కుమార్,మంద యాకయ్య గౌడ్ చిట్యాల తిరుపతి రెడ్డి, నాగెల్లి సారంగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఎంపికలు

**చింతపల్లి, జూన్ 17( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కోసం మండల కేంద్రంలో ఈ నెల 19న ఎంపికల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి నీరుడు అంజయ్య తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ హకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశం కోసం ఎంపికల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని డాక్టర్ అలుకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 19న ఉదయం 9 గంటల నుంచి బాల బాలికలకు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



అయితే క్రీడా పాఠశాలలో ప్రవేశము కోరే బాల బాలికలు తేదీ 01-09-2016 నుంచి తేది 31-08-2017 మధ్య జన్మించి ఉండాల్సి ఉంటుందని ఆయన అన్నారు. మండల స్థాయి ఎంపికలకు హాజరవుతున్న బాలబాలికలు తప్పనిసరిగా ప్రస్తుత పాఠశాల నుంచి పొందిన బోనాఫైడ్ సర్టిఫికెట్, తహసీల్దార్, పంచాయతీ, మునిసిపాలిటీ, కార్పొరేషన్ ల నుంచి జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం, 8 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ కాపీలు, ఆధార్ కార్డ్ (అసలుతో పాటు),కుల ధృవీకరణ పత్రాలను తీసుకురావాలని ఆయన సూచించారు. అయితే ఈ ఎంపికలు పూర్తిగా దేహదారుఢ్యానికి సంబంధించినవని ఆయన చెప్పారు.30 మీటర్లు ఫ్లయింగ్ స్టార్స్,800 మీటర్లు పరుగు,6ఐ10 షటిల్ రన్,మెడిసిన్ బాల్ త్రో,వర్టికల్ జంప్, ఫ్లెక్సిబులిటీ టెస్ట్ ,ఎత్తు,బరువు తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను శారీరక పరీక్షలు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. ఎంపికల కోసం హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి రవాణా భత్యం ఇవ్వబడదని ఆయన తెలిపారు. ఇతర వివరాల కోసం డివిజన్ ఎస్ జి ఎఫ్. కార్యదర్శి సౌజన్య తో 99481 18825 నంబరుకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.


## ఏసిపి పున్నం రవీందర్ రెడ్డికి సన్మానం

**నర్సంపేట, జూన్ 17 (నినాదం):** నర్సంపేట స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీపీ పున్నం రవిచందర్ రెడ్డిని కలిసి శాలువాతో



మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి మాట్లాడుచు స్థానిక స్వచ్ఛంధ సంస్థలు చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.నేటి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, మహిళలు, ఆడపిల్లలు అక్రమ రవాణా బారిన పడకుండా నిరంతర ప్రజా చైతన్య కార్యక్రమాలు స్వచ్ఛంధ సంస్థలు రూపొంది నిర్వహించాలని సూచించారు.బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు సహకారం అందించి అలాంటి చర్యలకు పాల్పడిన వారి పైన చట్ట పరమైన చర్యలు ఉంటాయని కూడా ఏసీపీ రవిచందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వచ్ఛంధ వాలంటీర్స్ కాసుల వెంకటాచారి, మొగిలిచర్ల రాము, గన్ మెన్ రమేష్, ఏసిపి ఆఫీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ



**నర్సంపేట, జూన్ 17 (నినాదం):** రాబోయే స్థానిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. నల్లబెల్లి బిజెపి మండల అధ్యక్షులు తడక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో ఆసరవెల్లిలో మంగళవారం సమావేశం జరిగింది. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు కోరిక బద్రు, మహమ్మద్ ఆలీతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నునావత్ సిక్య నాయక్,పొన్నాల లింగారెడ్డి, ఈర్ల రాజు, పొన్నాల కిషన్, మునిసాల శివ,గుగులోతు నరసింహ,గుగులోతు బాలు,మాలోతు మోతిలాల్,పరికి సాగర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను,గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి ఏ విధంగా మోసం చేశాయో ప్రజలకు తెలియజేయాలన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**చింతపల్లి, జూన్ 17( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలలో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పేద,మధ్య తరగతి కుటుంబాల నుంచి చదువుకునేందుకు వచ్చిన విద్యార్థులకు టాయిలెట్స్,మరుగుదొడ్లు, తరగతి గదులలో ఫ్యాన్లు, లైట్లు, త్రాగునీరు సౌకర్యాలు లేకపోవడం విచారకరమన్నారు.ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలవాలని,





లేదంటే రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రణదీప్,అశోక్, సుందర్,ఆంజనేయులు,అనూష, ప్రమీల, సాయిప్రియ, శారదా,శ్వేత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ
18 జూన్ 2025
www.ninadam.co.in

## జోరుగా అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ దందా

- స్థానిక నేతల అండదండలతో రెచ్చిపోతున్న రిఫిల్లింగ్ మాఫియా



**జిన్నారం/పటాన్‌చెరు జూన్ 17 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఖజానా నింపేందుకు సర్కార్ అన్ని రకాల ఆదాయ మార్గాలను అన్వేషిస్తుంటే, కొందరు కేటుగాళ్లు అడ్డగోలు దందాలతో తూట్లు పొడుస్తున్నారు. పటాన్ చెరు ఇస్నాపూర్ నడిరోడ్డు మీదనే అక్రమ గ్యాస్ దందా కొనసాగుతోంది. జనావాసాల మధ్య నిర్భయంగా అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రస్తుత కాలంలో ప్రజల నిత్యావసరాలపై ఎవరికి నచ్చిన విధంగా వారు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న సంఘటనలు చాలానే చూస్తున్నాం. ఇదే క్రమంలో గ్యాస్ వినియోగంలో కూడా ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండడం కూడా ఎంతో ముఖ్యం. కానీ, కొందరు మాత్రం గ్యాస్ విషయంలో ఏ మాత్రం భయం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ దందా చేస్తూ కావల్సినోడికి కావాల్సినంత సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి లేకుండా ఇలా అక్రమంగా రీఫిల్లింగ్ చేయడం చట్టరీత్యా నేరం అని అధికారులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నా పెడచెవిన పెట్టేవారే ఎక్కువ అయ్యారు. డబ్బులకు ఆశ పడి ఇలాంటి అక్రమ చర్యలకు పూనుకుని దందా కొనసాగిస్తున్నారు. తాజాగా పటాన్ చెరు ప్రాంతం ఇస్నాపూర్ లో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ దందా 14 కేజీల గ్యాస్ సిలిండర్ నుంచి 3, 5 కేజీలలోకి మారుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కేటుగాళ్లు. జనావాసాల మధ్యే ఇలా ప్రమాదకరంగా అక్రమ దందా వ్యవహారం కొనసాగుతోంది. గ్యాస్ ఏజెన్సీలోతో చేతులు కలిపి అక్రమార్కులు చిన్న చిన్న సిలిండర్లలోకి పెద్ద మొత్తంలో రీఫిల్లింగ్ దందా కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి పెట్టి ఈ అక్రమ దందా ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

# భారమైనా పేదల సంక్షేమ బాధ్యత మరువం

- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి / జవహర్‌నగర్, జూన్17 (నినాదం న్యూస్):** ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వానికి పెను భారమైన పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రగతి కోసం పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో అమలవుతాయని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షామీర్పేట్ మండలంలోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ లో మంగళవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ ఆర్థిక భారం ఉన్న పేదల సంక్షేమం విడువమని, ఇచ్చిన హామీలను పక్కాగా నెరవేరుస్తామని అన్నారు. అన్ని పార్టీలకతీతంగా ఎంతో పెద్దఎత్తున ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావడంఈ కార్యక్రమాన్ని పండుగగా చేసుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. జిల్లాలో మొత్తం 805 మంది లబ్దిదారులకు 8 కోట్ల 5 లక్షల 93 వేల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఛీఫ్ విప్ పంపిణీ చేసారు. మేడ్చల్ మండలంలో 139 లబ్దిదారులకు రూ. 1,39,16,124/-, శామీర్ పేట్ మండలంలో 71 మంది లబ్దిదారులకు రూ.71,08,236/-. మూడుచింతలపల్లి మండలంలో 27 మంది లబ్దిదారులకు గాను రూ.27,03,132/-, కీసర మండలంలోని 136 మంది లబ్దిదారులకు రూ.1,36,15,776/-, కాప్రా జవహర్ నగర్ మండలానికి గాను 81 మంది లబ్దిదారులకు రూ.81,09,396/-, ఘట్కేసర్ మండలంలో 131 మంది లబ్దిదారులకు రూ.1,31,15,196/-, మేడ్ పల్లి మండలానికి గాను 220 మంది లబ్దిదారులకు రూ. 2,20,25,520/-ల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి మేడ్చల్ జిల్లా కళాకారులు ప్రభుత్వ పథకాలపై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, ఘట్కేసర్ తహసీల్దారు రజిని, కీసర తహసీల్దారు అశోక్, మూడుచింతపల్లి తహసీల్దారు నర్సింహారెడ్డి, కాప్రా తహసీల్దారు సుచరిత, మేడ్పల్లి తహసీల్దారు హసీన, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

- ఎనిమిది గంటల పని విధానం ఎత్తి వేసేందుకు ప్రభుత్వం కుట్ర
- కొత్తగా తెస్తున్న లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్



**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్17,(నినాదం న్యూస్):** పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికవర్గాన్ని బలిచ్చే విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జులై 9న జరగబోయే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను తెలంగాణలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జయప్రదం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఐఎన్ టియూసి, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, టియూసిఐ, ఐఎఫ్‌టియూ, బిఆర్‌టియూ, టిఎన్ టియూసి, ఏజెయూటియూసి కార్మిక సంఘాల నేతలు కమలానగర్ సీఐటీయూ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. దేశ ప్రజలు, ప్రజాతంత్రవాదులు సమ్మెకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మే 20న నిర్వహించాల్సిన సమ్మె, పహల్గాం ఉగ్రదాడులు, భారత్, పాకిస్తాన్ వైమానిక ఉద్రిక్తతల నేపథ్యంలో వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఈ సంక్షోభ సమయంలోనూ లేబర్ కోడ్ల అమలుకు వెనక్కి తగ్గకుండా చర్యలు కొనసాగించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. లేబర్ కోడ్ లు అమలులోకి రాకముందే జమ్మూ-కాశ్మీర్‌లో 420 యూనియన్లను రద్దు చేయడం, కర్ణాటక ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు ముందుకెళ్లడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 8 గంటల పని సమయాన్ని 10 గంటలకు పెంచి, మహిళలను రాత్రి షిఫ్టులో పని చేయాలంటూ నిర్ణయం తీసుకోవడం, ఈ చర్యలు కార్మిక హక్కులకు వ్యతిరేకమని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక శాఖను మధ్యవర్తిత్వ విభాగంగా మార్చడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం, ట్రేడ్ యూనియన్లను అణచివేసే విధంగా చట్టాలను సరళతరం చేయడమూ ఇవి కార్మికుల పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వ ద్రోహ ధోరణికి నిదర్శనంగా పేర్కొన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్‌కు చట్టబద్ధత ఇవ్వడం ద్వారా రెగ్యులర్ ఉద్యోగుల భద్రతను సవాలుకు లోనుచేయడమే కాకుండా, 300 మందికి లోపు కార్మికులు ఉన్న సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించుకునే విధానాన్ని కల్పించడాన్ని నేతలు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు శంకర్ రావు, సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్, కార్యదర్శి జె.చంద్రశేఖర్, టియూసీఐ నేత ప్రవీణ్, ఐఎఫ్‌టియూ నాయకులు శివబాబు, స్వామి, బిఆర్‌టియూ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, సీఐటీయూ నాయకులు పి.గణేష్, జి.శ్రీనివాసులు, మున్సిపల్ జిల్లా నేత ఎన్.శ్రీనివాస్, మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉన్నికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## థీమ్ పార్కులో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



**నాచారం, జూన్ 17 ( నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని థీమ్ పార్కులో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓపెన్ జిమ్ 10 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కుకి వచ్చే వారికి, ఉదయం వాకింగ్ కు వచ్చే వారికి ఈ ఓపెన్ జిమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రూపా, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, నెమలి రవి, కోతి యాదగిరి, దయాకర్ రెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, పద్మా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ రావు, బుసాని రఘు, చిన దుర్గయ్య, మెండ రఘు, రాపోలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అంజయ్య, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యే జీవితంలో విజయానికి మార్గం



- పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్17 (నినాదం న్యూస్):** నియోజకవర్గం పరిధి 150 డివిజన్ రెజిమెంటల్ బజార్ లోని హిల్ స్ట్రీట్ స్కూల్లోని విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యే జీవితంలో విజయానికి మార్గం అని, చదువుకుంటేనే జీవితాలు బాగుపడతాయని అందుకే పేద పిల్లలకు విద్యను అందించడానికి అన్ని రకాలుగా సహాయం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రకటించారు. ఇటీవలే పేద విద్యార్థులకు స్కూల్స్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ నాయకురాలు వైష్ణవి యాదవ్ పిల్లలకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో బడి పిల్లలు ఎమ్మెల్యే తో ఉత్సాహంగా మాట్లాడారు. పుస్తకాలు పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సమాజంలో మరింత మంది ముందుకొచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, మానవసేవే మాధవ సేవ అన్నారు ఎమ్మెల్యే శ్రీగణేష్. ఈ నాడు పేద పిల్లలకు సహాయం చేసి విద్యావంతులను చేస్తేనే వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఒక మెరుగైన సమాజం నిర్మించగలుగుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా హిల్ కౌంటీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ హిల్ కౌంటీ లోని "శ్రీ వెంకటేశ్వర దేవస్థానం" నందు నిర్వహించిన దేవాలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఆ వెంకటేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు భూపాల్ రెడ్డి, అజయ్ సాగి, పరిమళ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబ శివ రెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రదీప్ తాళ్లూరి, మహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



**చేవెళ్ల, జూన్17(నినాదం న్యూస్):** ఓ పాడి గేదె ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలకు తగిలి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన చేవెళ్ల మండలం ముడిమ్యాలలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన జూకంటి బుచ్చయ్య అనే రైతుకు చెందిన పాడి గేదే మేత మేసేందుకు పొలం గట్టు వద్దకు వెళ్లింది. అయితే మేత మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగకు తగిలి గేదే అక్కడికక్కడే మృతిచెందింది. ఈఘటనతో రూ.50వేల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపారు. నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## వైద్య సహాయం కోసం తెల్ల రేషన్‌కార్డు అందించిన కార్పొరేటర్



**అల్వాల్, జూన్ 17 (నినాదం న్యూస్):** బిజెఆర్ నగర్ బస్తీకి చెందిన నరసింహ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో డయాలసిస్ చేయించు కుంటున్నారు. వివిధ వైద్య సదుపాయాల కోసం తెల్ల రేషన్ కార్డ్ లేనందువల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు, ఈ విషయాన్ని బిజేఆర్ నగర్ చెందిన సీనియర్ నాయకుడు బాబన్న కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి వెంటనే వారికి తెల్ల రేషన్ కార్డు గౌరవ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఏ ఎస్ ఓ తో మాట్లాడి వారి సమస్య ను తెలుపడం జరిగింది %ఖంశీ% అప్రోల్ చేయడం జరిగింది కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ రేషన్ కార్డు ఆన్లైన్ పేపర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు , నరసింహ మరియు వారి కుటుంబ సభ్యులు సమయానికి ఆదుకున్నందుకు కార్పొరేటర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి సీనియర్ నాయకులు బాబు సత్యనారాయణ బ్రహ్మయ్య రాము రామకృష్ణ కిషోర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ చేయూత

- 35 వేలు ఆర్థిక సహాయం
- ప్రభుత్వ సాయం 10 లక్షలకు పెంచాలని డిమాండ్



**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్17(నినాదం న్యూస్):** అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు పెంటూకర్ శ్రీనివాస్ కుటుంబాన్ని సొసైటీ అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ లు మంగళవారం పరామర్శించారు. మల్కాజిగిరి లోని వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబాకి ఆర్థిక సహాయం కింద మామిడి సోమయ్యతో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, పలువురు సొసైటీ సభ్యులు చేసిన 35 వేల రూపాయలను మామిడి సోమయ్య.. దివంగత శ్రీనివాస్ భార్య అర్పన కు అందజేశారు. దాదాపు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన శ్రీనివాస్ ఆర్థికంగా ఏ మాత్రం ఎదగక పోగా..పైగా ఒక పత్రిక నడిపేందుకు పెట్టుబడి కోసం, కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం సొంతింటిని అమ్ముకోవడం బాధాకరమని మామిడి సోమయ్య అన్నారు. భార్య, ఉన్నత చదువులు చదువుకుంటున్న ఇద్దరు కూతుళ్ళతో కలిసి పదహారేండ్లుగా కిరాయి ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఏళ్ళతరబడి జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాస్ లాంటి అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థికంగా అత్యంత ధీనస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు ప్రభుత్వం గానీ, అటు యాజమాన్యాలు గానీ జర్నలిస్టుల సంక్షేమ పట్ల ఎంత మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల నుంచి ఇస్తున్న లక్ష రూపాయల సహాయమే నేటికీ ఇస్తున్నారని, ఈ సహాయాన్ని కనీసం 10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

## దాహం తీర్చేందుకు బోర్ వేయించిన గోనె ప్రతాపరెడ్డి



**చేవెళ్ళ, జూన్ 17(నినాదం న్యూస్):** చేవెళ్ళ మండల పరిధి తంగడపల్లి గ్రామంలో మంచినీటి సమస్య ఉందని గ్రామస్తులు ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డికి తెలపడంతో మంచి మనసుతో సమస్యను తీర్చేందుకు రూ.2 లక్షల వ్యయంతో కొత్తగా బోరు మోటార్ ను వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. మంగళవారం గ్రామ పెద్దలతో స్విచ్ ఆన్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ సేవ చేసేందుకు ఎప్పుడు ముందుంటానన్నారు. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. ఇటీవల తంగడపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష 51 వేలు, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 51వేలు అందించాలని గ్రామస్తులు గుర్తుచేసి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోని గుడిమల్కాపూర్ డైరెక్టర్ పెద్ద గొల్ల పాండు, మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, రాముడు గౌడ్, సయ్యద్ గాయాస్, శ్రీనివాస్ గౌడ్, చంద్రయ్య గౌడ్, రాఘవేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, లకతో, అజీమ్, శ్రీకాంత్ రెడ్డి, నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఇందు స్మశాన వాటికను సందర్శించిన జోనల్ కమిషనర్



**అల్వాల్, జూన్ 17 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ హిందూ స్మశాన వాటికను అధికారులతో కలిసి దర్శించిన కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. హిందూ స్మశాన వాటిక ను అభివృద్ధి చేసి స్థానికులకు అన్ని రకాల ఉపయోగపడేలా చూసుకోవాలని అధికారులను ఆయన కోరారు .ముఖ్యంగా బోర్వెల్ వేయాలని (ఆర్చ్) ముఖద్వారం, వేరువేరుగా స్త్రీలకు పురుషులకు స్నానాల గదులను కల్పించాలని, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, వాకింగ్ పాత్, మొక్కలతో సుందరీకరణ చేయాలని ఆయనకు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,బొబ్బిలి సురేందర్ రెడ్డి వెంకటేష్ గౌడ్ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ మెంబర్లు పిడి అశోక్ కుమార్, ఏ నర్సింగ్ రావు, పుట్నాలకృష్ణ ,ఆనంద రెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్సింగ్, పాండురంగా రావు, కే నర్సింగరావు ,యాదగిరి అధికారులు ,ఈ ఈ శ్రీకాంతి, డి ఈ రఘు ఏ ఈ రవళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన కార్పొరేటర్

**అల్వాల్, జూన్ 17( నినాదం న్యూస్):** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అల్వాల్‌లో పిల్లలకు నోట్ బుక్స్ పాఠ్యాంశ పుస్తకాలు మరియు డ్రెస్సులను పంపిణీ చేసిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఇంచార్జ్ హెచ్ఎం సునీత శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా రెండు జతల స్కూల్ యూనిఫామ్స్ ఉచితంగా పాఠ్యపుస్తకాలు పరిశుభ్రమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన కంప్యూటర్లో శిక్షణ వ్యక్తిగత పర్యవేక్షణ మొదలగు సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఆమె తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.



## చర్లపల్లి డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలని వినతి



**నాచారం, జూన్ 17 (నినాదం న్యూస్):** ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ మర్యాద పూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి చర్లపల్లి డివిజన్ లో పర్యటించినప్పుడు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అలాగే వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని వివిధ కాలనీ లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి కృషి

- బొంతు శ్రీదేవి యాదవ్



**నాచారం, జూన్ 17 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్‌లో ఉన్న ఆఫీసర్స్ కాలనీ, విద్య మారుతీ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీ మరియు వీఆర్ నగర్ కాలనీల్లో పార్కుల అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి పరిశీలన నిర్వహించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలోని పార్కులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యు బి డి సర్కిల్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్, డివిజన్ ఇంచార్జి నరేష్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూన్ 17 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి, శాలువాలతో సత్కారించి, బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు



- **జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి**

**జమ్మికుంట, జూన్17 (నినాదం న్యూస్) :** రైతు సమస్యల పరిష్కారానికి పోర్టల్ ఎంత గానో ఉపయోగపడుతుంది రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న ధరణి పోర్టల్ ను తీసివేసి భూ భారతి పోర్టర్ ను అందుబాటులోకి తీసు కొని వచ్చిందని దీనిపై రైతులకు ప్రజ లకు గతంలోనే అవగాహన సదస్సులు నిర్వ హిం చడం జరిగిందని జమ్మికుంట తహసి ల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం మండ లంలోని కోరపల్లి గ్రామంలో రెవె న్యూ సద స్సు నిర్వహించారు. ఈ సదస్సు కు గ్రామం లోని రైతులు లబ్ధిదా రులు వివి ధ భూములకు సంబంధించి 269 దరఖా స్తులను అందించారని తెలి పారు. ముఖ్యం గా కోరపల్లి గ్రామానికి చెందిన పలువురు రై తులు లబ్ధిదారులు మాజీ సర్పంచ్ బోయి ని సమ్మయ్య తమ భూములను అన్యా యంగా ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేసుకు న్నాడని ఫిర్యాదులు రావ డంతో వాటిపై విచారణ చేసి చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసి ల్దార్ శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్ సత్యనారాయణ సర్వేయర్ మనోజ్ రావు రెవెన్యూ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నందుకు గర్వపడాలి

- **చర్లభూత్కూర్, దుబ్బపల్లి, చామనపల్లి, నగునూర్ బడిబాటలో పాల్గొన్న సుడా చైర్మన్**



**కరీంనగర్, జూన్17(నినాదం న్యూస్) :** కరీంనగర్ రూరల్ మండలం చర్ల భూత్కూర్, దుబ్బపల్లి,చామన్ పల్లి, నగు నూర్ గ్రామాల బడిబాట కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అన్ని పాఠశాలలోని కొత్తగా చేరిన విద్యా ర్థులు దాదాపు వంద మందికి స్వయంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. పాఠశాల ల్లోని అందరు విద్యార్థులు దాదాపు అయి దు వందల మందికి నోట్ బుక్స్ అంద జేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న టువంటి వాతావరణం గాని భోదన గాని వేరే దగ్గర ఉండదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు గర్వంగా చెప్పుకోవాలని స్వాతంత్ర్యం వచ్చిన తర్వా త ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకున్న వారు దాదాపు అందరూ ప్రభుత్వ పాఠశా లల్లో విద్యనభ్యసించినవారేనని నరేందర్ రెడ్డి గుర్తుచేశారు.ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలను పొందుతూ రాబోయే రోజు ల్లో మంచి ఫలితాలు సాధించాలని నరేం దర్ రెడ్డి ఆకాంక్షించారు. చర్లభుత్కూర్, దుబ్బపల్లి,చామన్ పల్లి, నగునూర్ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్య బాగానే ఉందని స్థానిక నాయకుల సహకారంతో పాటు ప్రధానోపాధ్యాయుల మరియు ఉపాధ్యా యుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు.పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలకోసం ప్రధానోపాధ్యాయులు సుడా చైర్మన్ కు విజ్ఞాపన పత్రాలు అందజేశారు. సాధ్యమై నంత త్వరగా పనులు ప్రారంభించడానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చా రు.చర్లభూత్కూర్ పాఠశాలలో ఈజీయస్ నిధులతో నూతన ప్రహరీ గోడ గేటు నిర్మా ణ పనులకు సుడా చైర్మన్ నరేం దర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాలలో ఎంఈవో రవీందర్, ఎంపిడివో సంజీవ రావు,కంరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, పెంచలా లక్ష్మన్ రావు,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్, స్వామి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, అల్వాలా శ్రీకాంత్,అల్వాలా ప్రశాంత్,జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య,రాజు, తాండ్ర లక్ష్మన్, శేఖర్,రాజేష్ కన్నా, అధ్యాపకులు బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందు రెండో విడత కై దరఖాస్తు చేసుకోండి

- **దళారులను నమ్మి మోసపోవద్దు**
- **మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్**



**జమ్మికుంట, జూన్ 17 (నినాదం న్యూస్) :** జమ్మి కుంట మున్సిపల్ పరిధిలోని రెండో విడత రానటువంటి లబ్ధిదా రులు వారం రోజుల లోపల మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడత దళిత బంధు రాని లబ్ధిదారులు వారి యూనిట్‌కు సంబంధించిన దరఖాస్తులను వారం రోజు ల లోపల మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు దళిత బంధు పాస్ బుక్, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం మొదటి యూనిట్ బిల్స్ రెండవ యూనిట్ కొటేషన్ ఫర్మ్ నోటరీ ట్రేడ్ లైసెన్స్ జతపరిచి మున్సిపల్ కార్యాలయంలో అందించాలని సూచించారు. దీనికోసం మున్సిపల్ కార్యాలయంలో కానీ బయటకాని దళారులను నమ్మి మోసపోవద్దని ఇందులో ఎవరికి ఎలాంటి పైరవీలు ఉండవని న్యాయబద్ధంగా అర్హులైన లబ్ధిదారులకు రెండో విడత దళిత బంధు నిధులు మంజూరు అవుతాయని దళారులను నమ్మి మోసపోవద్దని ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తే అవినీతి శాఖ అధికారులకు కానీ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ నేతను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**జమ్మికుంట, జూన్17 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశరామ్ రావు తల్లి లింగమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంగళవారం పర మార్శించి సంతాపం తెలిపారు. చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మంగళ వారం జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పరశురాం రావును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, ఓదేడు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాపారావు, రాజేశ్వర్ రావు, సదానందం తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల



**వెల్గటూర్, జూన్17 (నినాదం న్యూస్) :** రైతులకు కాంగ్రెస్ ప్రభు త్వం తీపి కబురునందించింది. వానాకాలం పంటల కు సంబం ధించి ప్రస్తుతం మూడు ఎకరాల లోపు రైతు భరో సా నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్టు మం డల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ తెలిపారు.రైతు భరోసా వానకాలం పంటకు గాను 2025-26 కు గాను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 వ తేది నుంచి రైతు బ్యాంకు ఖాతాలో ఎకరానికి ఆరు వేల చొప్పున జమ చేసినట్టు పేర్కొన్నారు.వెల్గటూర్ మండలా నికి సంబంధించి ఇప్పటి వరకు వెల్గటూర్ క్లస్టర్ నందు 4582 రైతులకు గాను 2,77,90,527 రూపాయలు, అలాగే చెగ్యం క్లస్టర్ నందు 3339 మంది రైతులకు 2,26,15,246 రూపా యలు రైతు ఖాతాలో జమ అయినట్టు తెలిపారు. వెల్గ టూర్ మండలం మొత్తానికి గను 7920 రైతులకు సం బం ధించి అయిదు కోట్ల నాలుగు లక్షల అయిదు వేల ఏడు వందల డెబ్బై మూడు (5,04,05,773) రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల అయ్యాయని పేర్కొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థినికి గిన్నిస్ బుక్‌లో చోటు

**కరీంనగర్, జూన్ 17(నినాదం న్యూస్) :** సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంతృప్తితోపాటు పలు విషయాల పట్ల పూర్తిగా అవగాహన వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని ప్రతిష్ఠాత్మక గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించుకోవడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ,కళల పరిరక్షణ ముఖ్యంగా ప్రాచీన కాలంనాటి వైభవాన్ని, కట్టడాలను గురించి తెలుసు కోవాలని తద్వారా చరిత్రను తెలుసుకున్న వారవుతారని వారు చెప్పారు. కళలలో పాల్గొనడం ద్వారా ఆనందం కల్గుతుందని ఒత్తిడి నుండి విముక్తి కలగడంతో పాటు పని పట్ల శ్రద్ధ వహించడంతో విజయం వరిస్తుందని చెప్పారు. తరగతి గదుల్లో విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించడంతోపాటు పాల్గొనేం దుకు నిధులు కేటాయించి ఉత్సాహాన్ని నింపాలని కోరారు. చాలా మంది పలు కార్యకలాపాల నుండి ఎదుర య్యే ఒత్తిడిని అదిగమించడానికి పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని వారు సూచిస్తు ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధానిలోని ఎల్.బి.స్టేడియంలో నిర్వహించినటువంటి గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ పాఠశాలకు చెందినటువంటి బుక్క దీత్య, 5వ తరగతి, హైద్రాబాద్లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో సుమారు 2400 మందికి పైగా కళాకారులతో కలిసి పాల్గొని ప్రతిష్ఠాత్మక గిన్నీస్బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు కైవసం చేసుకోవడం చాలా




చారిత్రాత్మక విజయమన్నారు. ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**జమ్మికుంట, జూన్17 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్ట ణంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో, చర్చి కాలనీలోని ప్రైమరీ పాఠశాలలో విద్యా ర్థులకు నోట్ బుక్స్ కంపాక్స్ బాక్సులు పెన్నులు పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్ష కార్యద ర్శులు అయితు రమేష్ గుడి వాడ వెంకట సతీష్ ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు జమ్మికుంట క్లబ్ నుండి దాతల సహ కారంతో సుమారు 150 మంది విద్యా ర్థులకు నోట్ బుక్స్ పెన్నులు కంపాక్స్ బాక్సులు అందించడం జరిగిందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రేణి గుంట రాజు వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు గంప సురేందర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు మహిళా టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ సమావేశం

- **పాల్గొన్న పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్**

**కరీంనగర్, జూన్17(నినాదం న్యూస్) :** కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు మంగళవారం నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, గత శనివారం నాడు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసు అధికారులతో సమన్వయం చేసి 3478 కేసులను పరిష్కరించినందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించారు. ఏదైనా కోర్టులో పెండింగ్ కేసులను పరిష్కరించుటకు పోలీసు అధికారుల సమన్వయ లోపం ఉన్నట్లయితే, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.




భవిష్యత్తులో ఇదే విధంగా సహకరించుకుని కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని వారిని కోరారు. రానున్న అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశంలో భాగస్వామ్యులు కావాలని, పోలీసు అధికారులకు గల సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సీసీఆర్బి ఏసీపీ జి విజయ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె శ్రీరాములు, అడిషనల్ పీపీ లు ఏ రాములు, గౌరు రాజిరెడ్డి, పి కుమార స్వామి, కె జాన్సీ, ఏపీపీ లు గాయత్రి, జి వీరాస్వామి, ఏ రంజిత్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**జమ్మికుంట, జనవరి 17 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఇంటర్ 2025 బెటర్మెంట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపల్ జెర్రీ పోతుల రవిబాబు తెలిపారు. ఎంపీసీ మొదటి విభాగంలో బంగారి భావన 470 మార్కులకు గాను 459 సాధించారు . బైపీసీ విభాగంలో ఉపాధ్యాయ ప్రాచి 440 మార్కులకు గాను 433 మార్కులు, సి ఈ సి విభాగంలో హర్ష 500 మార్కులకు గాను 466 మార్కులు తో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆవిర్నేని సుధాకర్ రావు మంగళవారం కళాశాల ఆవరణంలో పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## కౌలు రైతులకు కూడా రైతు భరోసా వెంటనే చెల్లించాలి

- **తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



**జమ్మికుంట, జూన్ 17 (నినాదం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు రైతు భరోసా మరియు కౌలు రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి పంటకు చెల్లించాల్సిన 6000 రూపా యలు వెంటనే చెల్లించా లని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లందకుంట లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులతో పాటు , కౌలు రైతులకు, భూమి లేని కూలీలకు, తక్షణం రైతు భరోసా కింద యాసంగి వర్షాకాలం సీజన్ కు కలిపి 12000 వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేయాలని రాము ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని 2024 వానకాలం సీజన్ లో ఇవ్వలేదు ఎకరంకు రూ. 7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6000లకు తగ్గించిది అన్నారు. 2025 యాసంగి సీజన్ లో 53.4 లక్షల మందికి రూ.4. 366ల కోట్లు 72 లక్షల ఎకరాలకు మాత్రమే చెల్లించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేదు అని అన్నారు. అందులో కౌలు రైతులకు వ్యవసాయ కూలీల ఊసే లేదు అని అన్నారు. 2025' 26 ఈ సంవత్సర వానకాలానికి 70 లక్షల మంది రైతులకు రూ.7,320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలని లేనియెడల రైతు సంఘాలు, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలను, కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- **పరిసరాల పరిశుభ్రత తోనే సీజనల్ వ్యాధులకు స్వస్తి పలకాలి**
- **డాక్టర్ కందికొండ రాజేందర్**
- **అమృత న్యూరో హాస్పిటల్ సేవలు అభినందనీయం**

**జమ్మికుంట, జూన్ 17 (నినాదం న్యూస్) :** పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్లనే సీజనల్ వ్యాధులకు స్వస్తి పలుకవచ్చునని జమ్మికుంట వ్యవసాయ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ అన్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అమృత న్యూరో ఆస్పత్రి వైద్యులు మంగళవారం మడిపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రాజేందర్ కందికొండ మాట్లాడుతూ వ్యాధులు సోకిన తర్వాత వైద్యానికి వచ్చే కంటే వ్యాధుల నివారణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా వైద్య పరీక్షలు చేసుకోవడం వల్ల వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించడం వల్ల ప్రాణాంతక వ్యాధు లైన క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్లను నివారించవచ్చునని అన్నారు. ఒక మనిషి సగటున రోజుకు ఐదు గ్రాముల కంటే తక్కువ ఉప్పు తినాలని జాతీయ పోషకాహార సంస్థలు సూచిస్తున్న కూడా ప్రజలు పెడచెవిన పెడుతున్నారని



రోజుకు 12 గ్రాముల కంటే ఉప్పు తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, గుండెపోటు, మూత్రపిండాల సమస్య లు అధికం అవుతున్నాయని ఆయన వాపోయారు. బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతం అయినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఆవిర్భ విస్తుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ ఆసియా అమృత న్యూరో హాస్పిటల్ మేనేజ్మెంట్ కిరణ్, పిఆర్వో శ్రీకాంత్, స్టాఫ్. పూజ, సుప్రతిక, శ్రావణి, రాజు, అన్వేష్ మరియు మడిపల్లి గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోల సంఘం

**కరీంనగర్, జూన్ 17(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మంగళవారం రోజున బాధ్య తలు స్వీకరించిన శ్రీమతి అశ్విని తనాజీ వాకడే ను, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు ఆమెకు పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పత్రికా విలేకరులను ఉద్దేశించి దారం శ్రీనివాసరెడ్డి ఎంప్లా యిస్ జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి పరిపాలనా వ్యవస్థలో గౌరవ అడిషనల్ కలెక్టర్ మేడం సుసంపన్న మైన అనుభవం ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధికి దోహదపడుతారని ఆశాభా వం వ్యక్తం చేశారు.. అధికారులంతా, జిల్లాలో స్థానిక పరిపాలన వ్యవస్థలో అభి వృద్ధి, పారదర్శకత, మరియు ప్రజలకు సులభంగా సేవలందిం చాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఉద్యో గుల సంక్షేమం, సేవా పరంగా ప్రభుత్వ



వ్యవస్థను బలోపేతం చేయడంలో సంఘం తరపున పూర్తి సహకారం అంది స్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎంప్లాయిస్ జేఏసీ కరీంనగర్ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు, టీజీవోలు సం ఘం జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచ రణ్, గడ్డం సుధాకర్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ జిల్లా టీఎన్జీవో నాయకులు ఇరుమల్ల శారదా, విజయలక్ష్మి, లవ కుమార్, కరుణాకర్, నారాయణ, శ్రీనివాస్, ఉమారాణి, శోభ, అశోక్, మధు, రవి, సోమయ్య, అనిత, మంజుల, సుగుణ, ఆషీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్‌పై ఏసీబీ దాడులు

- **8 వేలు లంచం తీసుకొంటూ ఏసీబీ పట్టుబడ్డ ఏఈఈ, సీనియర్ అసిస్టెంట్**

**కరీంనగర్, జూన్ 17(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా పరిషత్ పై మంగళవారం రోజున ఏసిబి దాడులు జరిపింది. ఈ దాడులలో పంచాయితీ రాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్న, ఏఈఈ, సీనియర్ అసిస్టెంట్లు ఏసిబి పట్టుబడ్డారు.చివరకు అద్దె కారు బిల్లు చెల్లించే విషయంలోనూ లంచం కోసం కక్కుర్తి పడ్డారు. ప్రైవేటు క్యాబ్ యజమానికి ఆరు నెలలకోసారి వచ్చే అద్దె తాలుకు డబ్బుల్లోనూ చేయి చాపడంతో బాధితుడు కరీంనగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో మంగళవారం రూ. 8 వేలు లంచం తీసుకుంటున్న పంచాయితీరాజ్ క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ దాడుల్లో కెమికల్ టెస్ట్ కూడా నిర్ధారణ కావడంతో ఇద్దరిని



కరీంనగర్ ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరు పర్చనున్నామని వెల్లడించారు.

# కృష్ణ.. ఇన్ని లాభాలా!

## ఈ అడవి పండు.. వ్యాధులన్నింటికీ దివ్యౌషధం..!



కృష్ణ ఫలం అని పిలువబడే పాషన్ ఫ్రూట్.. పాసిఫ్లోరా తీగ నుండి ఉత్పత్తి అవుతుంది. ఇది బ్రెజిల్, పరాగ్వే, అర్జెంటీనాకు చెందినది. ఉష్ణమండల పండు అయినప్పటికీ, దాని రకాలు కొన్ని ఉపఉష్ణమండల వాతావరణంలో కూడా పండుతున్నాయి. అందుకే దీనిని ఇప్పుడు ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలోని అనేక దేశాలలో సాగు చేస్తున్నారు. ప్రజలకు పెద్దగా పరిచయం లేని ఈ పండు అద్భుతమైన ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం...



పాషన్ ఫ్రూట్‌లో విటమిన్లు ఎ, సి, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి. పాషన్ ఫ్రూట్ ఆకులు కూడా పండ్ల మాదిరిగానే పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వీటిలో విటమిన్ సి, ఇతర పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి మేలు చేస్తాయి. ఈ ఆకులను కూరగా కూడా తినవచ్చు. ఇది శరీరానికి అవసరమైన విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది.

పాషన్ ఫ్రూట్ ఆకులను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని పలువురు పరిశోధకులు చెబుతున్నారు. ఈ ఆకులు శక్తిని అందించడమే కాకుండా, క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. పాషన్ ఫ్రూట్ ఆకు రసం గ్యాస్, అజీర్ణం, కడుపు సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. దీని సహజ లక్షణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో, కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పాషన్ ఫ్రూట్ ఆకులు మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ ఆకుల రసం లేదా కషాయాలను తయారు చేసి తినడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు అంటున్నారు. ఇది దీర్ఘకాలంలో మధుమేహం ప్రభావాలను తగ్గిస్తుంది. పాషన్ ఆకులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు శరీరంలో రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ రోగులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల సానుకూల ఫలితాలను చూడవచ్చు. పాషన్ ఫ్రూట్ ఆకులు కాలేయ సమస్యలతో బాధపడేవారికి కూడా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. పాషన్ ఫ్రూట్, దాని ఆకులు విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండటం వలన శరీరానికి అవసరమైన పోషణను అందిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.





బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలున్నాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు. బెల్లం తినడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ బెలం తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వంటకాల్లో బెల్లం వినియోగించి ఈ సమస్యను తగ్గించుకోవచ్చు.

# రోజూ బెల్లం ముక్క తింటున్నారా?



ఆస్తమా, ఎలెర్జీలకు బెల్లం మంచి ఔషధం

బెల్లంలో ఉండే కార్బోహైడ్రేట్స్ మన శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. రోజూ ఓ బెల్లం ముక్క తినడం వల్ల అలసటను కూడా తగ్గించుకోవచ్చు. భోజనం చేశాక ఓ బెల్లం ముక్క తింటే త్వరగా జీర్ణమవుతుంది. దాంతోపాటు స్వీట్స్ తినాలనే కోరికను కూడా తగ్గించుకోవచ్చు. బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హానికరమైన టాక్సిన్లను వెలికితీస్తాయి. సీజనల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు లాంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి.

బెల్లంలో ఉండే పొటాషియం, ఫాస్పరస్ ఎముకల బలాన్ని పెంచుతాయి. దీనివల్ల శరీరంలో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. దీంతో మీరు దృఢంగా ఉంటారు. బెల్లం తినడం ద్వారా గొంతు సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. గొంతు ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే బెల్లం తినాలి.

బెల్లం తినడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు కూడా త్వరగా తగ్గుతాయి. ఆస్తమా, ఎలెర్జీలకు బెల్లం మంచి ఔషధంలా పనిచేస్తుంది. మీరు తరచూ మలబద్ధకంతో బాధపడుతున్నట్లయితే బెల్లం మీకు మంచి పరిష్కారం చూపిస్తుంది. రోజూ బెల్లం తినడం బెల్లం వల్ల ఈ సమస్య తగ్గి మీరు యాక్టివ్‌గా మారుతారు. బెల్లం శరీరంలోని హానికర ద్రవ్యాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. కాలేయాన్ని శుభ్రంగా ఉంచి, ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది.

భోజనం చేసిన తర్వాత కొద్దిగా బెల్లం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తవు. పేగుల పని తీరును సజావుగా చేస్తుంది. బెల్లం శరీరాన్ని లోపలినుండి వెచ్చగా ఉంచుతుంది. ముఖ్యంగా చలికాలంలో బెల్లం తినడం వల్ల శరీరం గాఢంగా వేడి చెందుతుంది. అందుకే చలికాలంలో బెల్లంతో తయారైన పాకాలు, లాడూలు వంటివి తినడం ఆనవాయితీగా మారింది.

## గుల్‌ఖండ్ మిల్క్‌షేక్

కావలసిన పదార్థాలు:
చల్లని పాలు - కప్పు, గుల్‌ఖండ్ - రెండు స్పూన్లు, రోజ్ సిరప్ - రెండు స్పూన్లు, ఏదైనా ఐస్‌క్రీమ్ - ఓ స్కూప్.

తయారుచేసే విధానం:
గుల్‌ఖండ్, పాలు, సగం స్కూప్ ఐస్‌క్రీమ్, రోజ్ సిరప్‌ను మిక్సీలో తిప్పాలి. ఈ ద్రావణాన్ని గ్లాసుల్లో వేసి పైన మిగతా ఐస్‌క్రీమ్, కాస్త సిరప్ వేస్తే సరి.



**కొత్తిమీర ఉల్లి పరాటా**

కావలసిన పదార్థాలు:
గోధుమ పిండి - 3 కప్పులు, కొత్తిమీర తరుగు - కప్పు, జీలకర్ర- స్పూను, ఉల్లి ముక్కలు - అర కప్పు, పచ్చి మిర్చి ముక్కలు - స్పూను, మిరియాలు - స్పూను, నీళ్లు, నూనె, ఉప్పు - తగినంత.

తయారుచేసే విధానం:
మిరియాలు, జీలకర్రను వేయించి పొడి చేసుకోవాలి. లోతైన, వెడల్పాటి గిన్నెలో గోధుమ పిండి, కొత్తిమీర తరుగు, ఉల్లి, జీలకర్ర, మిరియాల పొడి, ఉప్పు వేసి అన్నిటినీ బాగా కలపాలి. తగినంత నీళ్లను చేర్చి పిండిలా చేసుకోవాలి. దీన్ని 15 చిన్న ముద్దలుగా విభజించి, ఒక్కో ముద్దను రొట్టెలా వత్తుకుని పెనం మీద కాస్త నూనె వేసి, అటూ ఇటూ దోరగా కాలిస్తే కొత్తిమీర, ఉల్లి పరాటా సిద్ధం.

## అరటి పండు తిన్న తర్వాత
# ఈ పదార్థాలు తింటున్నారా..?
## మీ లైఫ్ డెంజర్‌లో పడినట్టే..



అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినకూడదు. అరటిపండు తిన్న తర్వాత పుల్లని పండ్లు తినడం వల్ల అజీర్ణం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, అరటిపండ్లు, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈ కలయిక మీ ఆరోగ్యానికి హానికరం. అరటిపండ్లు తిన్న తర్వాత వీటిని తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు కలిగిస్తాయి.



అరటిపండ్లు తిన్న తర్వాత తీపి పదార్థాలు కూడా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండ్లు తిన్న తర్వాత వాటిని తీసుకోవడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. మధుమేహం లేకపోయినా అరటి పండు తర్వాత స్వీట్స్ తినకూడదని చెబుతున్నారు. అంతేకాదు.. రాత్రిపూట కూడా అరటి పండును అస్సలు తినకూడదని నిపుణులు చెబుతుంటారు. బనానా తిన్న తర్వాత వేయించిన పదార్థాలు తినకూడదు. కారంతో చేసిన పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండాలి. కాఫీలు, టీలు బనానా తిన్నాక తాగడం మానేయాలి. దీని వల్ల జీర్ణసమస్యలు , అలెర్జీలు, ముఖంపై మచ్చలు వస్తాయి. అలాగే అరటిపండు తిన్న తర్వాత కాఫీ తాగకూడదు. ఈ సమయంలో కాఫీ తాగడం వల్ల మలబద్ధకం ఏర్పడుతుంది. అరటిపండు తిన్న వెంటనే చల్లటి నీరు తాగకూడదు. దీనివల్ల జీర్ణ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడతాయి. రాత్రిపూట సాధ్యమైనంతవరకు అరటి పండును తినకపోవడమే మేలు. బంగాళదుంప, అరటి పండును కలిపి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. బంగాళదుంపలో పిండిపదార్థం ఎక్కువగా ఉంటుంది. రెండింటినీ కలిపి తినడం వల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు ఏర్పడవచ్చు. అందుకే ఈ రెండింది కాంబినేషన్‌కు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## క్యారెట్ జ్యూస్‌లో
# తేనె కలిపి తీసుకుంటే..
### ఇంతవరకు ఎవ్వరికి తెలియని రహస్యం ఇదే.!



రక్తహీనత ఉన్నవారు క్యారెట్ జ్యూస్‌లో తేనె కలిపి సేవిస్తే రక్తహీనత తగ్గిపోతుంది. క్యారెట్, టమాటా జ్యూస్, చీనీపండ్ల జ్యూస్‌ని కలిపి కనీసం ఇరవై ఐదు గ్రాములు తీసుకోవటం వల్ల ఆరోగ్యానికి రెట్టింపు లాభాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మూడింటిని కలిపిన రసాన్ని రెండు నెలలపాటు సేవిస్తే నోటి అల్సర్, ముఖంపై ముడతలు మాయమవుతాయి.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే మీకు ఉదయం క్యారెట్ జ్యూస్ తాగడం కుదరకపోతే, భోజనానికి ఒక గంట ముందు లేదా భోజనం చేశాక రెండు గంటల తర్వాత కూడా తాగవచ్చు.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. క్యారెట్ జ్యూస్‌లో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

నిద్రలేమితో బాధపడుతున్నవారు ప్రతి రోజు ఉదయం-సాయంత్రం రెండుపూటలా క్యారెట్ జ్యూస్ తీసుకోవటం వల్ల మీరు ఊహించని ఫలితం వుంటుంది. క్రమం తప్పకుండా క్యారెట్ జ్యూస్ తీసుకుంటూ ఉంటే.. ఉదర సంబంధమైన రోగాలు, పిత్తం, కఫం, మలబద్ధకం దూరమవుతాయి.

క్యారెట్‌ను ఉడకబెట్టి చల్లార్చిన తర్వాత కప్పు రసంలో చెంచా తేనెను కలిపి సేవిస్తే గుండెల్లో మంట మటు మాయం అవుతుంది. క్యారెట్ జ్యూస్ మహిళలల్లో రోగనిరోధక శక్తిని పెంచేందుకు బాగా ఉపయోగపడుతుంది.

పరగడుపున క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల దానిలోని పోషకాలు శరీరం బాగా గ్రహించబడతాయి. దీనివల్ల



# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ భయాలు..
## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

నినాదం మార్కెట్

అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఉద్రిక్తతలు, క్రూడ్ ఆయిల్ ధరల్లో పెరుగుదల కారణంగా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఈ ప్రతికూల ప్రభావాల కారణంగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడం నష్టాలకు ప్రధాన కారణం. ఆసియా మార్కెట్లు కూడా ఈ రోజు నష్టాలనే మూటగట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగాయి.

సోమవారం ముగింపు (81, 796)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. చివరి



వరకు నష్టాల్లోనే కదలాడింది. ఒక దశంలో దాదాపు 400 పాయింట్లు కోల్పోయి 81, 427 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. చివర్లో కాస్త పరిస్థితి సద్దుమణగడంతో భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 212 పాయింట్ల నష్టంతో 81, 583 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 93 పాయింట్ల నష్టంతో 24, 853 వద్ద రోజును ముగించింది.

సెన్సెక్స్‌లో మాజగాన్ డాక్, మహానగర్ గ్యాస్, ఏబీ క్యాపిటల్, పీబీ ఫిన్‌టెక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. హిందుస్తాన్ జింక్, సోనా బీఎల్‌డబ్ల్యూ, హిందుస్తాన్ కాపర్, జిందాల్ స్టీల్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 389 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 230 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.24గా ఉంది.

## 2 శాతం పెరిగిన
# గోద్రెజ్ ప్రాపర్టీస్ షేర్లు

గోద్రెజ్ ప్రాపర్టీస్ షేర్లు మంగళవారం 2శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. పుణెలోని అప్పర్ ఖరాడీ ప్రాంతంలో సుమారు 16 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు సంస్థ ప్రకటించింది. ఈ భూమిని ప్రీమియం గృహ ప్రాజెక్టు, హై-స్ట్రీట్ రిటైల్ డెవలప్‌మెంట్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపింది.



దీంతో గోద్రెజ్ ప్రాపర్టీస్ స్టాక్ మంగళవారం BSEలో గత ముగింపు రూ.2429.95తో పోలిస్తే 2.17 శాతం పెరిగి రూ.2482.90కి చేరింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.73,635 కోట్లుగా ఉంది. ఖరాడీ వాఘేలీ ప్రాంతంలో గోద్రెజ్ ప్రాపర్టీస్ సంస్థకు ఇది రెండో అతిపెద్ద భూమి కొనుగోలు. ఈ ప్రాంతంలో డెవలప్ మెంట్ అవకాశాలు పెరుగుతున్న సందర్భంగా గోద్రెజ్ ఇక్కడ మరో పెద్ద ప్రాజెక్టు చేపట్టనుంది. 2.5 మిలియన్ చదరపు అడుగుల సామర్థ్యంలో రూ. 3100 కోట్లతో ప్రాజెక్టు చేపట్టనుంది.

## మహిళలకు శుభవార్త..
# భారీగా తగ్గిన బంగారం ధరలు

ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇసారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్‌లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు.



అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా.. మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, త్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ ప్రియులకు కాస్త ఊరట లభించింది. నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 93, 050 ఉండగా.. నేడు రూ. 1050 తగ్గి రూ. 92,000గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 01, 510 గా ఉంది. నేడు రూ. 1, 140 తగ్గి రూ.1, 00, 370గా ఉంది. ఇక తెలుగు కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. నేడు తెలుగు రాష్ట్రాల్లో తగ్గిన బంగారం ధరలు చూసినట్లైతే..

## టీసీఎస్ కొత్త పాలసీ.. బెంచ్‌పై ఇక 35 రోజులు మాత్రమే!

ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ఇకపై ఏటా ప్రతి ఉద్యోగి 225 బిల్ల్‌డ్ బిజినెస్ డేస్ పనిచేసి ఉండాలన్న నిబంధన తీసుకొచ్చింది. బెంచ్ మీద ఉండే సమయాన్ని 35 రోజులకు పరిమితం చేసింది. జూన్ 12 నుంచి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తీసుకొచ్చింది. ఉద్యోగులు పనిచేయకుండా ఉండే సమయాన్ని తగ్గించడం, వర్క్‌ఫోర్స్‌ను సమర్థంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా దీన్ని తీసుకొచ్చినట్లు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' తన కథనంలో పేర్కొంది. ఐటీ కంపెనీల్లో బిల్ల్‌డ్ డేస్ అంటే క్లయింట్ ప్రాజెక్ట్‌పై పని చేయాల్సిన రోజులు. ఇది ఏడాదికి 225 రోజులుగా టీసీఎస్ నిర్ణయించింది. అంటే ప్రతి ఉద్యోగి కనీసం అన్ని రోజులు ప్రాజెక్టులపై పని చేయాల్సి ఉంటుంది. ఇక ఏ ప్రాజెక్ట్‌పై పనిచేయకుండా ఖాళీగా ఉండే సమయాన్ని బెంచ్ పీరియడ్‌గా పేర్కొంటారు. ఇకపై 35 రోజులు మాత్రమే ఒక ఉద్యోగి బెంచ్ మీద ఉండాలి. దీర్ఘకాలం పాటు ఏ ఉద్యోగి ప్రాజెక్టుపై లేకుండా ఖాళీగా ఉండకూడదని కొత్త పాలసీ నిర్దేశిస్తోంది. అలా జరిగితే అతడి పారితోషికం, కెరీర్‌లో వృద్ధి, చివరికి ఉద్యోగ జీవితంపైనా ప్రభావం పడుతుందని కంపెనీ తన పాలసీ డాక్యుమెంట్‌లో పేర్కొంది. టీసీఎస్‌లో ఏ ప్రాజెక్ట్‌కు ఎవరు సరిపోతారు? ఎవరి నైపుణ్యాలు సరిపోతాయి? వంటివి రిసోర్స్ మేనేజ్‌మెంట్ గ్రూప్ చూస్తుంది. దీనికి గ్లోబల్ హెడ్‌గా ఉన్న చంద్రశేఖరన్ రామ్‌కుమార్ నిర్ణయానికి అనుగుణంగా ఈ పాలసీ రూపుదిద్దుకుంది. అసోసియేట్‌కు ఏ ప్రాజెక్టనూ



కేటాయించని సందర్భంలో తనకు సరిపడే ప్రాజెక్ట్ అప్పగించేలా ఎప్పటికప్పుడు యూనిట్/ రీజనల్ ఆర్ఎంజీతో సంప్రదింపులు జరపడం వారిదే బాధ్యత అని పాలసీలో పేర్కొన్నారు. బెంచ్‌పై ఉన్న ఉద్యోగులు సంస్థ అందిస్తున్న ఐఎవాల్వ్, ఫ్రెస్కో ప్లే, వీఎల్ఎస్, లింక్డిన్ వంటి ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకొని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. ఆర్ఎంజీ నిర్దేశించిన సెషన్లకు హాజరవ్వాలి. బెంచ్‌పై ఉండేటప్పుడు ఆఫీసుకు రావడం తప్పనిసరి. వర్క్‌ఫ్రమ్ ఆఫీసు నుంచి మినహాయింపులు, ఫ్లెక్సిబుల్ వర్క్ వంటివి వర్తించవు. దీర్ఘకాలం పాటు ఏ ప్రాజెక్టూ కేటాయించని సందర్భంగా టీసీఎస్ క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవచ్చని ఈ పాలసీ చెబుతోంది.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 17(నినాదం న్యూస్):** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేష్ యాదవ్, మధుసూదన్ లు పేర్కొన్నారు. మంగళవారం దీర్ఘకాలికంగా అపరి ఓస్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు. జర్నలిస్టులు చాలి చాలని జీతాలతో కాలం వెళ్ళదిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే అర్హులైన జర్నలిసులకు ఇళ్ల స్థలాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ కార్డులను స్టిక్కర్ల విధానంతో పునరుద్ధరించడం కాకుండా కొత్త కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందజేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ఆపేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని అన్నారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారం కొరకు త్వరలో సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కోశాధికారి క్యాతం రాజేష్, ఉపాధ్యక్షులు గొర్రె లక్ష్మణ్, అరికెల్ల జీవన్ బాబు, నాయకులు అహ్మద్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో టీజీఎండీసీ ద్వారా సేకరించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ,జూన్ 17, (నినాదం న్యూస్) :** జిల్లాలో ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి పనులలో ఉపయోగించే ఇసుకను టి.జి.ఎం.డి.సి. ద్వారా సేకరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఖనిజ, గనుల శాఖ, నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వం ద్వారా చేపట్టే అభివృద్ధి పనులకు తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఇసుక సేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రభుత్వ అభివృద్ధి పనులు నీటిపారుదల శాఖల ప్రాజెక్టుల నిర్మాణం, భవన నిర్మాణాలు, వంతెనలు కాలువలు, రహదారులు, సింగరేణి, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులకు ఉపయోగించే ఇసుకను తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సేకరించాలని తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు అవసరమయ్యే ఇసుక కొరకు ఆన్ లైన్ ద్వారా ఇండెంట్లు సమర్పించాలని, జీరో పర్మిట్ ద్వారా క్వారీల నుండి మెటల్ తరలించాలని, జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎ.డి. గంగాధర్ రావు, (టి.జి.ఎం.డి.సి.) పి. ఓ. రవీందర్, రోడ్లు భవనాల శాఖ అధికారి సురేందర్, పంచాయితీ రాజ్ ఈ. ఈ. ప్రభాకర్, నీటిపారుదల శాఖ ఈ ఈ లు గుణవంత్ రావు, ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 17(నినాదం న్యూస్):** శ్రీరాంపూర్ ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షునిగా బండి రమేష్ ఇటీవల నియమించారు. దీంతో మంగళవారం నస్పూర్ తెలంగాణ భవన్ లో నస్పూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, మాజీ కౌన్సిలర్లు వంగ తిరుపతి,అహ్మద్ పార్టీ సీనియర్ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి,ఆకునూరి సంపత్ ,భాకం నగేష్ గుమ్మడి శ్రీనివాస్,టీబీజికెఎస్ నాయకులు పొగాకు రమేష్, కుమ్మం రాజేశ్వర్ రెడ్డి,రఫీఖాన్,దుర్గాప్రసాద్,అమృత రాజ్ కుమార్,షోహాల్ యూత్ నాయకులు కాటం రాజు, తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలి



- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్,జూన్ 17 (నినాదం న్యూస్) :** ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలు, ఎరువులను రైతులకు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి నిల్వలు, రసీదు పుస్తకం, రిజిస్టర్లు, ఎరువుల గోదాము పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణం ఎదుట ధరల పట్టిక, దుకాణంలోని నిల్వల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. రైతులకు విక్రయించినప్పుడు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రసీదులను జాగ్రత్తగా తమ వద్ద భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి తహసీల్దార్ డి. కవిత, వ్యవసాయ అధికారి మిలింద్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత పాటించాలి




**మంచిర్యాల ప్రతినిధి, జూన్17 (నినాదం న్యూస్):** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అనిత పేర్కొన్నారు. మంగళవారం నస్పూర్ లో స్టాప్ డయేరియా పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా మాట్లాడుతూ కలుషిత నీరు, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల డయేరియా సోకుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని పేర్కొన్నారు. భోజనం చేసేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సమత, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గంలో ఘనంగా హర్కర జన్మదిన వేడుకలు

- మందాల నరేందర్ కీరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకి నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ





**గోదావరిఖని జూన్17 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో అంతర్గాం మండల యువ నాయకుడు మందాల నరేందర్ కీరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాల్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి వేణుగోపాల్ రావుకి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్గంలోని జడ్పీహెచ్ స్కూల్లో పిల్లలకు నోట్బుక్లు పెన్నులు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. మందల నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు, ప్రజల మనసులను గెలుచుకున్న ప్రజానాయకుడు, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్న హర్కర వేణుగోపాల్ రావు.ప్రజల సమస్యలపై అవగాహన, పాలనాపరమైన లోతైన అనుభవం, ప్రభుత్వ విధానాలపై స్పష్టమైన దృష్టితో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకుడిగా నిలిచారు. ఆయన సలహాలు ఎంతో ప్రయోజనకరంగా ఉండి, పాలనలో పారదర్శకతకు దోహదపడుతున్నాయని అన్నారు.అలాగే హార్దికత, నైతిక విలువలు, నిస్వార్థ సేవతో ప్రజలకు సేవ చేయడం ఆయన జీవన లక్ష్యం. యువతకు ఆదర్శంగా నిలిచిన ఆయన నాయకత్వం రాష్ట్రానికి ఆశాజ్యోతి అని అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆరోగ్యంగా, సుఖంగా, దీర్ఘాయుష్షుంతో ఉండాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందాల నరేందర్, ఎండి వాజిద్ ఖాన్, పల్లికొండ శ్యామ్ పల్లికొండ పెద్దపెల్లి జిల్లా ఫిషరీస్ చైర్మన్, ఎండి దస్తగిరి, కొత్తపల్లి నరేష్, నంది శ్రీధర్, ప్రదీప్, దీపక్, వినోద్,

## స్థానిక సమరానికి సిద్ధం కావాలే

- ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పదేళ్ల పాలనపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జూన్ 17 (నినాదం న్యూస్) :** గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 17నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గత పదేళ్ల పాలనలోబీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్థేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి ఒక ప్రస్థానం బుక్ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలు నాయకులకు అందజేశారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

- మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య



**సుల్తానాబాద్, జూన్ 17(నినాదం న్యూస్):** క్రీడ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఈనెల 19 న ఎంపిక పోటీలు నిర్వహించ నున్నట్లు మండల వి ద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండల స్థాయి క్రీడా పాఠశాలల్లో ఎంపిక పోటీలకు నాలుగవ తర గతి చదువుతూ 01 సెప్టెంబర్ 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన విద్యా ర్థులు అర్హు లని అన్నారు. ఎంపికకు హాజరయ్యే విద్యార్థులు, ఆన్లైన్లో అప్లై చేసుకున్న లాగిన్ అయిన రిజిస్ట్రేషన్ ఫామ్, 4వ తరగతి స్టడీ సర్టిఫికెట్, 5పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ను కొనిరావాలని సూచిం చారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు సుల్తా నాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మై దానంలో మండల ఫిజికల్ డైరెక్టర్లు సంధ్య శ్రీవా ణి ఆసియా వెంకటేష్ ప్రణయ్ సరోజలను 961 8336976 సంప్రదిం చాలని తెలిపారు.

## 19న ఓదెల మండల క్రీడ పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక



- మండల విద్యాధికారి వై.రమేష్

**ఓదెల (సుల్తానాబాద్) జూన్.17 (నినాదం న్యూస్):** ఈనెల 19 న పెద్దపల్లి జిల్లా ఓదెల మండల క్రీడ పాఠశా లల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి వై. రమేష్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మండల స్థాయి క్రీడా పోటీలు ఓదెల మండలం క నగర్తి గ్రామంలోని దాసరి పద్మ హనుమయ్య జ డ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎంపిక కార్యక్రమం నిర్వహించబడుందని అన్నారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు 1 సెప్టెంబర్ 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించినవారు అర్హులని, అలాగే మూడవ తరగతి మార్కుల మె మో, ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9:30కు పె ద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి హై స్కూల్ నందు పాల్గొనగలరని మండల విద్యాధికారి రమే ష్ తెలియజేశారు.

## రావికంటి రామయ్య గుప్త సేవలు ఆదర్శప్రాయం

- జయంతి కార్యక్రమంలో వక్తలు

**మంథని, జూన్17 (నినాదం న్యూస్) :** కవిగా, ఉపాధ్యాయునిగా రావికంటి రామయ్య గుప్త సమాజానికి అందించిన సేవలు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. రామయ్య గుప్త 89వ జయంతి సందర్భంగా మంగళవారం మంథనిలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. రామయ్య గుప్త సామాజిక సమస్యలపై అక్షరాయుధాలు సంధించారని, అవినీతి అక్రమాలను నిర్భీతితో ఎండగట్టారని అన్నారు. ఉపాధ్యాయుడిగా వేలమందిని తీర్చిదిద్దారని కొనియాడారు. వారి స్మారకంగా ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కొండేల మారుతి , రాజమౌళిగౌడ్, బోగోజు శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, రామడుగు మారుతి, నాగమల్ల కృష్ణ తదితరులు మాట్లాడారు. రామయ్య గుప్త వ్యక్తిత్వాన్ని, కవిత్వాన్ని వర్ణిస్తూ పుల్లూరు నాగేశ్వర్ రచించిన పద్యాలను రావికంటి మనోహర్ ఆలపించారు. అనంతరం రామయ్య గుప్త తనయుడు రావికంటి శ్రీనివాస్ ను గట్టు నాగన్న తదితరులు ఘనంగా సన్మానించారు. విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంశీ, రమేశ్, ఉపాధ్యక్షుడు కొమురవెల్లి సమ్మయ్య, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, సుదర్శన్, రావికంటి శ్రీనివాస్, గుండా శైలజ తదితరులు నివాళులు అర్పించి పూలమాలలు సమర్పించారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్ దోపిడిని అరికట్టాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్




**సుల్తానాబాద్,జూన్ 17(నినాదం న్యూస్):** ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం పాఠ్యపు స్తకాలు, స్టేషనరీ యూనిఫామ్ అమ్మకాలను అరిక ట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ యజమాన్యాన్ని హెచ్చరించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎ ఫ్ఐ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల కేంద్రం లోని మండల విద్యాధికారి కా ర్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి ల్లాల ప్రశాంత్ మాట్లా డు తూ, ప్రైవేటు విద్యాసం స్థల యాజమాన్యం పుస్తకాలు, టై బెల్ట్ యూని ఫామ్ లు కొనాలంటూ తల్లిదండ్రులకు ఆంక్షలు విధిస్తూ,ఒక్కొక్క విద్యార్థి నుండి పుస్తకాలకు 3 వేలు నుండి 4వేలు, యూనిఫామ్ డ్రస్సుల పేరు తో 5 వేల నుండి 6 వేల వరకు అడ్డగోలుగా వసూ లు చేస్తూ తల్లి దండ్రులను ఇబ్బంది లకు గురిచే స్తున్నారని అన్నారు.నిబంధనలు విరుద్ధంగా పా ఠ్యపుస్తకాలు స్టేషనరీ లాంటివి అమ్ముతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎ ఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తమనవేణి అభిరామ్ నాయకులు అనిల్,నరేష్,ప్రదీప్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## వాజీద్ ఖాన్ ఆధ్వర్యంలో హార్కర జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జూన్17 (నినాదం న్యూస్) :** రామగుండము రైల్వే స్టేషన్ తబిత బాలల సంరక్షణ సంస్థ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హార్కరా వేణుగోపాల్ రావు జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి అన్నదానం నిర్వహించి, పండ్లు పంపిణి చేశారు.అమ్మపరివార్ స్వం చందా సేవ సంస్థ, గోదావరిఖని వారి ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు, అనాధ లకు అన్నదానం నిర్వహించారు.గోదావరిఖని, రామగుండ ము లో గల పిల్లల సంరక్షణ కేంద్రంలో అన్నదానం పండ్ల పంపిణీ, నోట్ బుక్స్ పంపిణి చేసారు.అలాగే కిడ్నీ డయాలసిస్ ఉన్న నిరుపేద రోగులకు తనవంతు సాయంగా పాకెట్ మనీ అందజేసారు.గోదావరిఖని జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో నిస్స యు లకు అపన్న హస్తం అందజేశారు. విద్యార్థి, విద్యార్థినులు, ఆనాధలు, నిరుపే దలు, వికలాంగులు, నిర్వహించిన వాజీద్ ఖాన్ కి కృతజ్ఞతలు తెలియజే సారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ రామ గుండము మండల అధ్యక్షులు అర్కూటీ రాయమల్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నామాల కుమారస్వామి, అరుమూళ్ళ సదానందం, జావీద్ ఖాన్, సల్మాన్, రియాజ్, నాయబ్, అస్లాం, ఖలీమ్ గౌస్, జలీల్, నరేష్, సాగర్, సతీష్ పాల్గొన్నారు.



# శ్రీచైతన్య విద్యాసంస్థలు మార్గదర్శక శక్తులు

- వరల్డ్ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు
- ఘనంగా శ్రీచైతన్య "ఐరావత్ ఛాంపియన్స్ వేడుక"




**హైదరాబాద్,జూన్ 17(నినాదం):** ఐఐటి, జెఈఈ వంటి పోటీపరీక్షలంటే మరో చదరంగంతో సమానమని ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు అన్నారు. ఐఐటి–జెఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్స్, నీట్ 2025 జాతీయ స్థాయి పోటీ పరీక్షల ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థలు మరోసారి తన సత్తాచాటి ఇండియాలోనే నంబర్ వన్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్ప కళా వేదికలో శ్రీచైతన్య 'ఐరావత్ ఛాంపియన్' వేడుక నిర్వహించింది. దీనికి ప్రపంచచెస్ ఛాంపియన్, శ్రీచైతన్య బ్రాండ్ అంబాసిడర్ గుకేష్ సినీనటుడు అడివిశేష్‌తో కలిసి ముఖ్యాతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుకేష్ మాట్లాడారు. జెఇఇ, నీట్ వంటి పోటీ పరీక్షల విజయానికి వ్యూహాత్మక ఆలోచన, క్రమ శిక్షణ, మానసిక స్థైర్యం ఎంతో అవసరమన్నారు. తద్వారానే విద్యార్థులు నైపుణ్యతను పొందగలు గుతారని సూచించారు. అనంతరం అడివి శేష్ మాట్లాడుతూ ఇటీవలి ఐఐటి, జెఈఈ, నీట్ పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థు లందరికీ అభినందనలు తెలిపారు. ఈ విజయాల వెనుక ఉన్న ప్రణాళిక, అంకిత భావం అభి నందనీయమని కొని యాడారు. ఇంజనీ రింగ్, మెడికల్ రంగాల్లో దేశవ్యాప్తంగా ప్రతిభావంతులను అందిస్తూ శ్రీచై తన్య విద్యాసంస్థలు ఓ మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయని ఆయన ప్రశంసించారు. చివరగా విద్యాసంస్థల అకడ మిక్ డైరక్టర్ సుష్మ బొప్పన మాట్లాడు తూ భారతీయ చెస్ గ్రాండ్మాస్టర్, ప్రపంచ చెస్ ఛాంపియన్ అయిన గుకేష్ దొమ్మరాజును బ్రాండ్ అంబాసిడర్గా నియమిం చినందుకు సంతోషంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా జెఈఈ, నీట్ ఛాంపియన్లను అత్యధికంగా అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. చిన్న వయస్సులోనే గుకేష్ సాధించిన అసాధారణ విజయాలు పాఠశాల విద్యార్థుల నుండి జెఈఈ,నీట్ అభ్యర్థుల వరకు ప్రేరణగా నిలిచా యన్నారు. దీంతో శ్రీచైతన్య విద్యార్థులు ఆత్మవి శ్వాసంతో, వ్యూహాత్మకంగా ఆలోచించి, అత్యున్నత సామర్థ్యాలను అల వర్చుకుని సమర్థులవుతారని తెలిపారు. గుకేష్ దొమ్మరాజు శ్రీచైతన్య బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరించటం గర్వకారణమని, గుకేష్ ప్రేరణతో విద్యార్థులు మరింత దృఢంగా ముందుకు సాగుతారని శ్రీచైతన్య స్కూల్స్ అకాడమిక్ డైరక్టర్ సీమా బొప్పన తెలిపారు. ప్రతి భను ప్రోత్సహించే కార్యక్రమంగా, సాధకులను సత్కరించే వేదికగా "ఐరావత్" నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచై తన్య టాపర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాల్గొనగా, శ్రీచైతన్య డైరెక్టర్లు శ్రీధర్ యలమం చిలి, జాతీయ స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించారు. శాస్త్రీయ శిక్షణతో, అత్యా ధునిక మౌలిక వసతులతో ముం దంజలో ఉన్న శ్రీచైతన్య విజయం వెనుక ఉన్న కలలు, కృషిని ఈ వేడుక మరోసారి చాటిచెప్పింది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కోదాడ(అనంతగిరి), జూన్ 17 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆయన నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిత్యం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పేదల కోసం నిరంతరం పనిచేస్తున్న తమ అభిమాన నాయకురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోని, రాజకీయాల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల లో ఎమ్మెల్యే సారథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని స్థానా లను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు గునుకుల గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు బుర్ర పుల్లా రెడ్డి, మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్,నాయకులు దేగ కొండయ్య, ప్రధాన కార్య దర్శి నెల్లూరు వెంకటప్పయ్య,గొండ్రియాల దేవాలయ చైర్మన్ ఎటుకూరి రమేష్,ఈదుల కృష్ణయ్య,గునుకుల స్వరూప వెంకటరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు మాగి నరేష్,మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ,జూన్ 17 (నినాదం న్యూస్):** జిల్లాలోని ఆదివాసి, గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం ఆశ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ (పి.ఎం. జుగా) శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి శిబిరంలో అందుతున్న సేవలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసి, గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించేం దుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం లెంటిగూడ గ్రామా న్ని సందర్శించి ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పి.ఎం.జన్ మన్) మొబైల్ మెడికల్ వాహనాన్ని పరిశీలించారు. ఈ వాహనం ద్వారా గిరిజన ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వివాహనం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, రోగుల వివరాలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ వాహనం ద్వారా మారుమూల ప్రాంతాల గిరిజనులకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని, అవసరమైన చోట మరింత మెరుగైన సేవలు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా గుణాత్మక విద్య

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, జూన్ 17 (నినాదం న్యూస్):** ప్రభుత్వ విద్యా సంస్థల ద్వారా విద్యా ర్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల–మంచిర్యా లలో అడ్మిషన్లకు సంబంధిం చిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వం నూతనంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ ప్రాంత బాలికల కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. ఈ గురుకుల కళాశాల లో నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనము, విద్యను అభ్యసించడానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలు, ఉపాధి పొందడా నికి ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్ సెల్, ఉన్నత విద్య కొరకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిం చబడతాయని తెలిపారు. 2025 సంవత్సరంలో ఇంటర్మీడి యట్ పూర్తి చేసిన బాలికలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని, వివరాలకు 7995010674 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి. అనూష, అధ్యాపకులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# కుబేరతో అలరించనున్న ధనుష్..రష్మిక



ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు నటుడు ధనుష్. సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చి హాలీవుడ్ హీరోల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'కుబేర' జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ధనుష్ మ్యాష్అప్ వీడియోను ప్రదర్శించారు. అది చూసిన అభిమానులు గూస్‌బంప్స్ వచ్చేలా ఉందంటూ అభిప్రాయపడుతు న్నారు. తాను హాలీవుడ్ సినిమాలో నటిస్తానని చెబితే ప్రజలు నవ్వేవారని ధనుష్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇకపోతే ఇదే సినిమాలో రష్మిక నటించారు. నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకొని వరుస సినిమాలతో అలరిస్తున్నారు రష్మిక. 'కుబేర'తో జూన్ 20 నుంచి సందడి చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మ్యాష్అప్ వీడియో ప్రస్తుతం అందరినీ ఆకట్టు కుంటోంది. ఇందులో ఆమెపై ఇండస్ట్రీలో అగ్ర హీరోలు ప్రశంసలు కురిపించడం చూపించారు.. అలాగే తాను కెరీర్ ప్రారంభంలో ఓ ఆడిషన్ ఇస్తే రిజెక్ట్ చేశారంటూ రష్మిక ఓ ఇంటర్వ్యూలో పంచుకున్న వీడియోను ప్లే చేశారు.

# ఢీ సీక్వెల్‌కు నేను రేఢీ అంటున్న మంచు విష్ణు




తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మంచు విష్ణు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు తన హిట్ సినిమా 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడారు. 'ఢీ' సినిమా సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'ఆ సినిమా దర్శకుడు, నేను కలిసి సీక్వెల్ కోసం ప్రయత్నిస్తున్నాం. నేను ఆ చిత్రాన్ని ఎంతో ప్రేమతో చేశాను. ఏదో ఒకరోజు దర్శకుడు దాని సీక్వెల్ స్క్రిప్ట్‌తో నన్ను కలవాలని కోరుకుంటున్నాను. అదంతా రచయిత చేతుల్లోనే ఉంటుంది. స్క్రిప్ట్ సిద్ధమైన మరుసటి రోజే దాని షూటింగ్‌ను ప్రారంభిస్తాను' అని మంచు విష్ణు తెలిపారు.శ్రీను వైట్ల దర్శకత్వంలో విష్ణు, జెనీలియా జంటగా నటించిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'ఢీ'. శ్రీహరి, జయప్రకాశ్‌రెడ్డి, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు. 2007లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, మంచు విష్ణు కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్స్‌లో ఒకటిగా నిలిచింది. అలాగే తన మనసులో ఉన్న మరో కథను కూడా బయటపెట్టారు.



# కర్నాటకలో థగ్ లైఫ్ విడుదలకు లైన్ క్లియర్

## అడ్డుకోవడం సరికాదంటూ సుప్రీం ఆదేశం



'థగ్ లైఫ్' చిత్ర బృందానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. కమల్ హాసన్ నటించిన ఈ సినిమా కర్ణాటకలోనూ విడుదల చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ఈ సినిమాను కర్ణాటకలో నిషేధించిన సంగతి తెలిసిందే. దీనిపై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ మేరకు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల వల్ల ఆ సినిమాను నిలిపివేయాలంటూ బెదిరించిన సంఘాలను సుప్రీం హెచ్చరించింది. అలాంటి బెదిరింపులు చట్టబద్ధం కాదన్న అత్యున్నత న్యాయస్థానం.. థియేటర్‌లలో ఏది ప్రదర్శించాలో నిర్ణయించే అధికారం ఆ సంఘాలకు లేదని స్పష్టంచేసింది. ఎవరైనా ఒక ప్రకటన చేసినప్పుడు దాన్ని మరో కామెంట్‌తో ప్రతిఘటించే స్వేచ్ఛ ఉంది కానీ.. థియేటర్‌లు తగలబెడతామని బెదిరించే అధికారం ఎవరికీ ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కర్ణాటక ప్రజలు కమల్‌హాసన్‌తో విభేదించే స్వేచ్ఛను కలిగిఉన్నారని.. అదే సమయంలో ప్రాథమిక హక్కులను కూడా కాపాడాలని కోర్టు పేర్కొంది. ఒక సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత దాన్ని విడుదల చేయాల్సిందేనని సుప్రీం ఆదేశించింది. దాన్ని చూడాలా, వద్దా అనే అధికారం పూర్తిగా ప్రజలకు ఉంటుందని.. బెదిరింపుల ఆధారంగా సినిమాను ఆపకూడదని స్పష్టంచేసింది.చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు నుంచి తనకు బదిలీ చేసుకున్న సుప్రీంకోర్టు.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందనను తెలియ జేయాలని ఆదేశించింది. ఈ విషయంలో నటుడు క్షమాపణలు చెప్పాల్సిందేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.

### విజయ్‌సేతుపతి, పూరి సినిమా

# టీమ్‌లో చేరిన సంయుక్త




విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నటి సంయుక్త జాయిన్ అయినట్లు తెలుపుతూ టీమ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆమె నడకలో హుందాతనం.. కళ్లల్లో ఆగ్రహం.. అంటూ సంయుక్తకు స్వాగతం పలుకుతూ ఆమెతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇందులో ఆమె పాత్ర కీలకంగా ఉండనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే ఈ సినిమాలో సీనియర్ నటి టబు భాగమైన విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు మొన్నటివరకూ వార్తలు వచ్చాయి. తాజాగా 'భిక్షాందేహి' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. దర్శకుడి గా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలం గా ఎదురు చూస్తున్నారు పూరి జగన్నాథ్. ఆయన గత చిత్రాలు 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక సంయుక్త వరుస ప్రాజెక్ట్‌లతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శీను దర్శకత్వంలో రానున్న 'అఖండ 2'లోనూ ఆమె భాగమయ్యారు. ఇటీవలే చిత్రబృందం ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇందులోనూ ఆమెది నటనకు ప్రాధాన్యమున్న పాత్రని తెలుస్తోంది.

# రెట్రో సీరిస్ వర్షన్ విడుదలకు యోచన




తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన సూపర్ హిట్ చిత్రం రెట్రో. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు. మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తెలుగులో మిశ్రమ స్పందనలను అందుకోగా.. తమిళంలో మాత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు. ఈ ఎక్స్‌టెండెడ్ వెర్షన్‌లో కేవలం తొలగించిన సన్నివేశాలు మాత్రమే కాకుండా, అనేక భావోద్వేగపూరిత సన్నివేశాలు మరింత వివరంగా ఉండేలా ప్లాన్ వేస్తున్నానని ఆయన తెలిపారు.

# నటించడమే రాదన్నారు : అనుపమ



సొగసైన అందంతో కుర్రాళ్ల హృదయాలని దోచుకుంటున్న అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ప్రధానంగా తెలుగు, మలయాళం, తమిళ చిత్రాలలో నటిస్తోంది. 18 ఫిబ్రవరి 1996 న కేరళలోని ఇరింజల కుడాలో జన్మించిన అనుపమ తన నటనా జీవితాన్ని 2015 లో విడుదలైన "ప్రేమమ్" అనే మలయాళ చిత్రంతో ప్రారంభించింది. 2016లో అనుపమ "అ ఆ" చిత్రంతో తెలుగు తెరకు పరిచయమయ్యారు. ఈ చిత్రంలో ఆమె నాగవల్లి పాత్రను పోషించి, తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు . తాజాగా నటి అను పమ పరమేశ్వరన్ తన కెరీర్ ప్రారంభ దశలో ఎదుర్కొన్న విమర్శలు, ట్రోలింగ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. మలయాళంలో తాను ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్నారు. సీనియర్ నటుడు సురేశ్ గోపి ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. థ్రిల్లర్ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంతో మలయాళ ప్రేక్షకులను కొత్త కోణంలో మెప్పిస్తానని అనుపమ అంటుంది. ఇక ఈ మూవీ ప్రచార కార్యక్రమంలో భాగంగా, అనుపమ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. కెరీర్ తొలినాళ్లలో మంచి నటి కాదంటూ నేను తీవ్ర విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కొన్నాను.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741